بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly BADAR Qadian

సంపుటి: 9 సంచిక : 46

వార్షిక చందా 600/-రూ॥

www.akhbarbadr.in

14 నవంబర్ 2024 క్రీ, శ. 14 నభువ్వత్ 1403 హి, శ. 11 జమాదిఉల్ అవ్వల్ 1446 హి,ఖ.


## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَسَخَّرَ لَکُمُ الَّیۡلَ وَالنَّہَارَ ۙ وَالشَّمۡسَ وَالۡقَمَرَ ؕ وَالنُّجُوۡمُ مُسَخَّرٰتٌۢ بِاَمۡرِہٖ ؕ اِنَّ فِیۡ ذٰلِکَ لَاٰیٰتٍ لِّقَوۡمٍ یَّعۡقِلُوۡنَ ○

(سورہ النحل، آیت13)

**అనువాదం:** అతడు మీ కొరకు రాత్రిని, వగలును, సూర్యచంద్రులను వినియోగించెను. నక్షత్రములు కూడ అతడి ఆదేశముతో పని చేయును. దీనిలో తెలివి నుపయోగించు జాతి కొరకు చాలా గొప్ప సంకేతములు గలవు.

**(నహల్: 13)**

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు అల్లాహ్ దయతో క్షేమంగా ఉన్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి కొరకు ప్రత్యేముగా దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ అన్వర్ గారికి ఆరోగ్యవంతమైన, చురుకైన సుదీర్ఘ జీవితంను ప్రసాదించుగాకా!. ఉన్నత ఆశయ సాధనాలను సమకూర్చు గాకా!,అనుక్షణం హుజూర్‌ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్)*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

**వాస్తవమేమనగా ప్రతి యుగంలో ఏ వ్యక్తి అయినా సత్యత యొక్క మహత్యములను పొందాలనుకున్నచో అతడు ముందుగా హజ్రత్ అబూబకర్ రజి విశిష్టతలను, లక్షణాలను, స్వభావాలను తమలో పుట్టించుకోవడం కోసం సాధ్యమైనంత మేరకు కృషి చేయాలి. ఆ తరువాత చివరి ప్రయత్నం వరకు దుఆలు చేయాలి.**

## హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి ఉపదేశాలు:

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు: " ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ అన్‌హుకు సిద్దీఖ్ అనే బిరుధు ఇవ్వడానికి గలకారణాలను అనగా వారి రజిలో ఎలాంటి మహత్యములు ఉన్నాయనే విషయాన్ని అల్లాహ్‌యే బాగుగా ఎరుగును. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విధముగా కూడ తెలిపారు: వారి మనస్సులో ఉన్నటు వంటి స్వచ్ఛత వలన హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ అన్‌హు గారికి ప్రాధాన్యత లభించినది. ఒకవేళ క్షుణ్ణముగా పరిశీలించి చూసినచో హజ్రత్ అబూబకర్ రజి ప్రదర్శించిన సత్యతకు ఉదాహరణ మనకు మరెక్కడ కూడ లభించదు. వాస్తవమేమనగా ప్రతి యుగంలో ఏ వ్యక్తి అయినా సత్యత యొక్క మహత్యములను పొందాలనుకున్నచో అతడు ముందుగా హజ్రత్ అబూబకర్ రజి విశిష్టతలను, లక్షణాలను, స్వభావాలను తమలో పుట్టించుకోవడం కోసం సాధ్యమైనంత మేరకు కృషి చేయాలి. ఆ తరువాత చివరి ప్రయత్నం వరకు దుఆలు చేయాలి. అబూబకర్ రజి స్వాభావిక నీడ తనపై పడునట్టు చేసుకోనంత వరకు, వారి గుణగణాలలో మమేకం కానంత వరకు సత్యత యొక్క మహత్యములను పొందలేరు.

అబూబకర్ స్వభావం ఏమిటి?. దానిని గూర్చి వివరముగా చేర్చించుకునే, సంభాషించుకునే సమయం కాదిది. ఎందుకనగా దానిని వివరించడానికి చాలా సమయం పడుతుంది. నేను సంక్షిప్తముగా ఒక ఘటనను మీకు తెలియజేస్తాను. అదేమనగా, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్తుత్వ ప్రకటన చేసిన సమయంలో హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్‌హు సిరియా వైపు వ్యాపారం కోసం వెళ్ళారు. వారు తిరిగి వస్తున్న తరుణంలో మార్గమధ్యలో ఒక వ్యక్తి వారి రజిని కలిసాడు. వారు రజి అతనిని మక్కాకు చెందిన విషయాలను గూర్చి అడిగి తెలుసుకున్నారు. ఏదైన క్రొత్త సమాచారం ఉన్నాదా? అని అడిగారు. సాధారణముగా ఎవరైన ఏ ప్రాంతానికైన ప్రయాణించినచో తిరిగి వస్తున్న క్రమంలో తమ ప్రాంతవాసులు కలిసినప్పుడు ఆ ప్రాంత విషయాలను గూర్చి అడిగి తెలుసుకుంటారు. మొత్తానికి ఆ వ్యక్తి క్రొత్త విషయమేమనగా, నీ మిత్రుడు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్తుత్వపు వాగ్దానం చేశాడు. హజ్రత్ అబూబకర్ రజి ఆ విషయాన్ని వినడంతోనే ఒకవేళ వారు అలా ప్రకటన చేసినచో నిస్సందేహముగా వారు సత్యవంతులే.

ఈ ఒక్క ఘటనతోనే వారి రజికి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల ఎలాంటి సదభిప్రాయం ఉన్నదో అర్థమవుతుంది. మహత్యములు కూడ అవసరం లేదనుకున్నారు. వాస్తవమేమనగా ప్రకటన చేసిన వ్యక్తిని గూర్చి తెలియని వ్యక్తియే మహత్యములను కోరుకుంటాడు. పౌరుషం కల్గిన వారికి, సంతృప్తి చెందు వారి అవసరముండును. కాని ఆ వ్యక్తిని గూర్చి పూర్తిగా తెలిసిన వారికి అతని నుండి మహత్యములను కోరవలసిన అవసరం ఏమున్నది?. మొత్తానికి హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్‌హు మార్గ మధ్యలోనే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్తుత్వ వాగ్దానం విని విశ్వసించారు. ఆ తరువాత మక్కాకు చేరుకొని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకున్నారు. ఆపై మీరు ప్రవక్తుత్వ వాగ్దానం చేశారా? అని అడిగి తెలుసుకున్నారు. అందుకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అవును నిజమే అని సమాధానం ఇచ్చారు. అప్పుడు హజ్రత్ అబూబకర్ రజి మిమ్ముల బలపర్చువారిలో నేనే అందరి కంటే మొదటి వాడిని అనే విషయానికి మీరు సాక్షముగా నిలువండి అని అన్నారు. వారు రజి కేవలం మాట సహాయంగా అనలేదు. వాస్తవానికి వారు రజి " అనగా హజ్రత్ అబూబకర్ రజి " తమ ఆచరణల ద్వారా తన వాగ్దానాన్ని నిరూపించి చూపారు. మరణ సమయం వరకు పాటించారు. మృతి చెందిన తరువాత కూడ వీడలేదు. "

**(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 372-374)**

**హజ్రత్ అబూబకర్ రజి అతనితో ఒకవేళ వారు ప్రవక్తుత్వ ప్రకటన చేసినచో నిశ్చయముగా వారు సత్యవంతులే. వారు అబద్ధమాడరు అని అన్నారు. ఆ తరువాత నేరుగా హజ్రత్ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇంటికి చేరుకున్నారు.**

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం **అర్రహ్మాన్ సూక్తి వ లిమన్ ఖాఫ మఖామ రబ్బిహి జన్నతాని (అర్రహ్మాన్: 47)** తన దేవునికి భయపడువారికి రెండు స్వర్గాలు గలవు. వలిమన్ ఖాఫ మఖామ రబ్బిహి జన్నతాని ఏవరైతే తన దేవునికి భయపడుతుంటారో వారికి రెండు స్వర్గాలు అనే సూక్తిని విశ్లేషిస్తూ ఇలా తెలిపారు: హజ్రత్ అబూబకర్ రజి ఉదాహరణను ఇస్తూ ఇలా తెలిపారు: " హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజినుచూడండి. వారు సిరియా నుండి ఇంటికి తిరిగి వస్తున్న సమయంలో మార్గమధ్యలో ఒక వ్యక్తి కలిసాడు. ఏదైన క్రొత్త విషయం తెల్పుము అని వారు రజి అతనిని అడిగారు. అందుకు ఆ వ్యక్తి అంత క్రొత్త విషయాలు ఏమి లేవు గాని, నీ స్నేహితుడు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్తుత్వ వగ్దానం చేశాడు అని అన్నాడు. ఈ వినడంతోనే హజ్రత్ అబూబకర్ రజి అతనితో ఒకవేళ వారు ప్రవక్తుత్వ ప్రకటన చేసినచో నిశ్చయముగా వారు సత్యవంతులే. వారు అబద్ధమాడరు అని అన్నారు. ఆ తరువాత నేరుగా హజ్రత్ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇంటికి చేరుకున్నారు.

**(12వ పేజిలో చదువుము)**

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

■ హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజియల్లాహు అన్‌హు గారు ఈ విధముగా ఉల్లేఖించారు. నేను దైవమార్గంలో ఒక బాటసారికి ఒక గుర్రాన్ని ఇచ్చాను. ఆ గుర్రమును తీసుకున్న వ్యక్తి దానిని సరిగ్గా చూసుకోలేకపోయాడు. కావున నేను అతని నుండి ఆ గుర్రాన్ని కొనుగోలు చేయాలనుకున్నాను. పైగా అతడు దానిని తక్కువ ధరకు విక్రయిస్తాడు అని భావించాను. కావున ఈ విషయంను గూర్చి నేను దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను అడిగాను. అందుకు హుజూర్ (స) ఇలా అన్నారు. " అతడు నీకు ఒక దిర్హమునకు విక్రయించినా కూడ నీవు దానిని కొనుగోలు చేయకుము. ఎందుకనగా తానుగా దానం చేసి, తిరిగి తీసుకున్న వ్యక్తి తను కక్కిన పదార్థాలను మరల తిన్నటు వంటి కుక్కను పోలినవాడవుతాడు."

■ హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉబైదుల్లాహ్ బిన్ ఉబై మలైకా ఇలా ఉల్లేఖించారు. ఇబ్నే జదాన్ యొక్క స్వతంత్ర్యము పొందిన బానిస సుహైబ్ కుమారులు రెండు పడక గదులు మరియు ఒక భవనం తమదని ప్రకటించారు. అందుకు కారణం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వాటిని సుహైబ్‌కు ఇచ్చారు. అందుకు మర్వాన్ " ఇట్టి విషయమై మీ వద్ద ఏదైనా సాక్ష్యం ఉన్నదా?" అని అడిగారు. అందుకు సుహైబ్ కుమారులు "(హజ్రత్ అబ్దుల్లాహ్) ఇబ్నే ఉమర్ రజి సాక్ష్యం " అని సమాధానం ఇచ్చారు. మర్వాన్ హజ్రత్ అబ్దుల్లాహ్‌ను పిలిపించారు. హజ్రత్ అబ్దుల్లాహ్ రజి "నిశ్చయముగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సుహైబ్‌కు రెండు పడక గదులు మరియు ఒక భవనాన్ని ఇచ్చారు " అని సాక్ష్యం చెప్పారు. కావున మర్వాన్ గారు హజ్రత్ అబ్దుల్లాహ్ రజి గారి సాక్ష్యం కారణముగా సుహైబ్ కుమారుల పక్షంలో తీర్పునిచ్చారు.

ఈ సంచికలో...


**(1) 07 జూన్ 2024 నాటి జుమా ప్రసంగం ........ పేజి 2లో.**

**(2) 14 జూన్ 2024 నాటి జుమా ప్రసంగం ...... పేజి 7లో.**


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రొపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

ఈ రోజు ప్రస్తావించబడుతున్న యుద్ధంనకు సరియ హజ్రత్ మున్జిర్ బిన్ అమర్ లేదా సరియ బయీరే మవూన అనే పేర్లు గలవు. ఈ భయంకరమైన దుర్ఘటన హిజ్రి 4వ సంవత్సరమున చోటు చేసుకున్నది. కొందరి దృష్టిలో ఈ యుద్ధం సరియ రజీఈ కంటే పూర్వమే జరిగిందని, మరి కొందరి దృష్టిలో ఈ యుద్ధం సరియా రజీఈ తరువాత జరిగిందని పొందుపర్చడం జరిగింది. ఈ ఘటన కూడ రజీఈ ఘటన వలే శత్రువులు చేసిన మోసం మరియు నమ్మక ద్రోహంనకు ఉదాహరణ. ఈ యుద్ధాన్ని సరియ బయీరే మవూన అని పిలుస్తుంటారు.

రాఇల్ మరియు జక్వాన్ మొ॥ తెగలకు చెందిన ప్రజలు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకోని తమతో కొంత మంది అనుచరులను పంపించండి అని అభ్యర్థించారు.....మొత్తానికి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు హిజ్రి 4వ సంవత్సరంలో మున్జిర్ బిన్ అమర్ అన్సారీ నాయకత్వంలో అనుచరులకు చెందిన ఒక బృంధాన్ని పంపించారు. ఆ అనుచరులందరు అన్సార్ తెగకు చెందినవారు. వారి సంఖ్య **70** వరకు గలదు. అందరు ఖురాన్ కంఠస్థం చేసినవారే మరియు ఖారీలు.

బయీరే మవూన సందర్భమును అవకాశంగా భావించి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆమిర్ బిన్ తుఫైల్‌కు ఇస్లాంను స్వీకరించమనే సందేశాన్ని పంపించాలను కున్నారు. కావున ఇందుకోసం హుజూర్ (స) ప్రత్యేకించి అతని పేరున అనుచరుల చేతిలో ఒక లేఖను పంపించారు. సైన్యాధిపతి అయినా హజ్రత్ మున్జిర్ బిన్ అమర్ రజి హజ్రత్ హరామ్ బిన్ మిల్హాన్‌కు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం లేఖను ఇస్తూ దానిని బనూ ఆమీర్ తెగనాయకుడైన ఆమిర్ బిన్ తుఫైల్‌కు ఇవ్వమని పంపించారు.

హరామ్ బిన్ మిల్హాన్ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి రాయభారిగా ఆమిర్ బిన్ తుఫైల్ మరియు అతని మిత్రుల వద్దకు చేరుకోగా, ముందుగా వారు మోసపూరితముగా స్వాగతం పలికారు. ఆ తరువాత వారు అనగా హరామ్ బిన్ మిల్హాన్ నిర్భయముగా కూర్చొని వారికి ఇస్లాం సందేశాన్ని అందిజేయసాగారు. హరామ్ బిన్ మిల్హాన్ ప్రశాంతంగా కూర్చొని ఇస్లాం సందేశాన్ని ప్రచారం చేస్తున్నప్పుడు వారిలో నుండి కొందరు దుష్టులు ఒక వ్యక్తికి సైగలు చేసి ఈ అమాయక రాయభారిని వెనక నుండి ఈటతో దాడి చేయించారు. అందుకు వారు అక్కడే కుప్పకూలిపోయారు.

ఇది బయీరే మవూనకు చెందిన ఘటన. ఇది యుద్ధం. నేను ఎల్లప్పుడు దుఆల వైపు శ్రద్ధ కల్పించినట్లుగా ఇప్పుడు కూడ కల్పిస్తున్నాను. పీడితుల కొరకు , పీడిత ఫలస్తీనీయుల కొరకు దుఆలు కొనసాగిస్తూ ఉండండి. అల్లాహ్ తాలా దౌర్జన్యపరులను త్వరగా నాశనం చేయుగాకా!. అనుచరులను హతమార్చినట్లుగానే అమాయక ప్రజానికాన్ని కూడ హతమార్చుతున్నారు. మోసపూరితముగా, ఒకసారి ఒకచోటికి పంపిస్తారు, మరొసారి మరొక చోటికి పంపిస్తున్నారు. అక్కడ బాంబులను కురిపిస్తున్నారు. అల్లాహ్‌యే కరుణించుగాకా!. ప్రపంచ పరిస్థితుల కోసం కూడ దుఆలు చేయండి. చాలా వేగంగా వినాశనం వైపు పరుగు తీస్తుంది ఈ ప్రపంచం. యుద్ధ వాతవరణం చాలా వేగంగా విస్తరిస్తుంది. అల్లాహ్ తాలా అహ్మదీయులను కూడ యుద్ధ దుష్ప్రభావాల నుండి కాపాడుగాకా!.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 07 జూన్ 2024, (07 ఎహ్‌సాన్ 1404 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ ـ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِينَ ـ اَلرَّحْمٰنِ الرَّحِيمِ ـ مٰلِكِ يَوْمِ الدِّينِ ـ

إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِينُ ـ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيمَ ـ

صِرَاطَ الَّذِينَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوبِ عَلَيْهِمْ وَلَا الضَّالِّينَ ـ

ఈ రోజు ప్రస్తావించబడుతున్న యుద్ధంనకు సరియ హజ్రత్ మున్జిర్ బిన్ అమర్ లేదా సరియ బయీరే మవూన అనే పేర్లు గలవు. ఈ భయంకరమైన దుర్ఘటన హిజ్రి 4వ సంవత్సరమున చోటు చేసుకున్నది. కొందరి దృష్టిలో ఈ యుద్ధం సరియ రజీఈ కంటే పూర్వమే జరిగిందని, మరి కొందరి దృష్టిలో ఈ యుద్ధం సరియా రజీఈ తరువాత జరిగిందని పొందుపర్చడం జరిగింది. ఈ ఘటన కూడ రజీఈ ఘటన వలే శత్రువులు చేసిన మోసం మరియు నమ్మక ద్రోహంనకు ఉదాహరణ. ఈ యుద్ధాన్ని సరియ బయీరే మవూన అని పిలుస్తుంటారు. మక్కా నుండి మదీనాకు వెళ్ళుచున్న దారిలో బనూ సులైమ్ ప్రాంతంలో ఉన్నటు వంటి ఒక బావి పేరు బయీరే మవూనా. మరియు ఆ పేరుతోనే ఆ ప్రాంతాన్ని పిలుస్తారు. అందువలనే ఈ యుద్ధానికి బయీరే మవూన అనే పేరు ప్రాచుర్యం పొందినది. ఈ యుద్ధానికి హజ్రత్ మున్జిర్ బిన్ అమర్ గారు నాయకత్వం వహించారు. అందువలన ఈ యుద్ధాన్ని హజ్రత్ మున్జిర్ బిన్ అమర్ అనే పేరుతో కూడ గుర్తుచేసుకుంటారు. అదే విధముగా ఈ యుద్ధాన్ని సరియతుల్ ఖురా అనే పేరుతో కూడ పిలుచుకుంటారు. బయీరే మవూన యుద్ధంలో పాల్గొన్న వారందరు నవయువకులే. పైగా అందరు ఖారీలు. కావున ప్రజలు వారిని ఖురా అనే పేరుతో గుర్తు చేసుకుంటారు.

ఈ యుద్ధంనకు చెందిన పూర్వాపరాలను గూర్చి హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు ఇలా పేర్కొన్నారు. " సులైమ్ మరియు ఘత్ఫాన్‌కు చెందిన ఈ తెగలు అరబ్ దేశం మధ్యభాగంలో ఉన్నటువంటి నజద్ ఫీఠభూమిలో నివాసం ఉంటున్నాయి. పైగా ముసల్మానులకు వ్యతిరేకముగా మక్కాకు చెందిన ఖురైష్‌లతో కలిసి కుట్రలు మరియు కుతంత్రాలకు పాల్పడుతున్నాయి. నెమ్మది నెమ్మదిగా ఆ దుష్ట తెగల దుష్టత్వములు హద్దులు దాటసాగాయి. నజద్ ఫీఠభూమి మొత్తం మీద ఇస్లాం శత్రుత్వపు విషం విస్తరించసాగింది. కావున ఆ రోజులలో అనగా మేము ఏ తెగలను గూర్చి ప్రస్తావించుతున్నామో వారిలో బనూ ఆమీర్ తెగకు చెందిన ఒక నాయకుడైన అబూ బరాఅ ఆమిరీ అనే వ్యక్తి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి కలవడానికి వచ్చాడు. హుజూర్ (స) అతనికి చాలా మృదువుగా, ప్రేమగా ఇస్లాం యొక్క సందేశాన్ని అందించారు. అతడు కూడ చూడడానికి ఎంతో శ్రద్ధగా, ఆసక్తితో హుజూర్ (స) సందేశాన్ని విన్నాడు కాని ఇస్లాంను స్వీకరించలేదు. కాని అతడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఇలా విన్నవించుకున్నాడు. మీరు మీ కొంత మంది అనుచరులను నాతో నజద్‌కు పంపించండి. వారు అక్కడికి చేరుకోని నజద్ ప్రజలకు ఇస్లాం సందేశాన్ని చేరవేస్తారు. ఫలితముగా నజద్ ప్రజలు మీ సందేశాన్ని తిరస్కరించని నేను నమ్ముతున్నాను. అందుకు హుజూర్ (స) నజద్ ప్రజలపై నాకు ఏ మాత్రం నమ్మకంలేదు అని అన్నారు. అప్పుడు అబూ బరాఅ " ఈ విషయంలో మీరు ఏ మాత్రం చింతించకండి, మీరు పంపించిన వారికి రక్షణ కల్పించే బాధ్యత నాది" అని అన్నాడు. అబూ బరాఅ ఒక తెగకు నాయకుడు మరియు ప్రభావితం చేయు సామర్థ్యం కల్గిన వ్యక్తి కావున హుజూర్ (స) అతడు చెప్పిన మాటలను నమ్ముచూ, అనుచరులతో కూడిన ఒక బృంధాన్ని నజద్ ప్రాంతానికి పంపించారు.

ఇది చరిత్రకారులు చెప్పిన కథనము. బుఖారిలో ఇలా గలదు. ప్రముఖ తెగ అయినా బనూ సులైమ్‌కు చెందిన రాఇల్ మరియు జక్వాన్ ఉపశాఖలకు చెందిన కొంతమంది ప్రజలు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకోని ఇస్లాం పట్ల ఆసక్తి ఉన్నట్లుగా వ్యక్తపరుస్తూ " మా జాతి ప్రజలలో ఇస్లాంకు వ్యతిరేకముగా ఉన్నటు వంటి వ్యక్తులకు భిన్నముగా మాకు సహాయంను

అందిచుటకు మీరు కొంతమందిని పంపించండి అని అభ్యర్థించారు. ఇక్కడ ఎలాంటి సహాయాన్న అభ్యర్థించారు అనే విషయాన్ని పేర్కొనలేదు. అది సైనిక సహాయమా? లేదా సందేశాన్ని చేరవేయుటనా? అనేది పేర్కొనలేదు. మొత్తానికి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక బృంధాన్ని పంపించారు. దురదృష్టవశాత్తు బియిరే మవూనకు చెందిన వివరాలు బుఖారీలో కలిసిపోయాయి. అందువలన వాస్తవం ఏమిటి? అనేది ఖచ్చితముగా చెప్పలేక పోయారు. కాని ఉన్నటు వంటి నమ్మకం ద్వారా చూసినచో తెలుయునదేమనగా, ఆ సమయంలో రాఇల్ మరియు జక్వాన్ మొ॥ తెగలకు చెందిన ప్రజలు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకోని తమతో కొంత మంది అనుచరులను పంపించండి అని అభ్యర్థించారు. ఈ రెండు కథనాలను పరీక్షించి చూసినచో తెలియు విషయమేమనగా, రాఇల్ మరియు జక్వాన్ ప్రజలతో పాటుగా ఆమిర్ తెగకు చెందిన నాయకుడు అబూ బరాఅ ఆమిరీ కూడ వచ్చి ఉంటాడు. అతడే వారి తరుపున ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో మాట్లాడి ఉండవచ్చును. కావున చారిత్రక పుటలలో పేర్కొన్న విషయాన్ని చూసినచో నాకు నజద్ ప్రజలపై నమ్మకం లేదని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పడం. అందుకు సమాధానంగా మీరు ఈ విషయంలో ఎలాంటి ఆందోళన చెందకండి, వారికి నేను అభయాన్ని ఇస్తున్నాను, మీ అనుచరులకు ఎలాంటి ఇబ్బంధి కలుగదు అని అతడు మాట్లాడడంను చూసినచో అబూబరాఅతో రాఇల్ మరియు జక్వాన్ ప్రజలు కూడ వచ్చారని, వారిని చూసిన తరువాతయే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు చింతన కల్గిందని సూచిస్తున్నది. వాస్తవం అల్లాహ్‌కే బాగా తెలుసు.

మొత్తానికి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు హిజ్రి 4వ సంవత్సరంలో మున్జిర్ బిన్ అమర్ అన్సారీ నాయకత్వంలో అనుచరులకు చెందిన ఒక బృంధాన్ని పంపించారు. ఆ అనుచరులందరు అన్సార్ తెగకు చెందినవారు. వారి సంఖ్య 70 వరకు గలదు. అందరు ఖురాన్ కంఠస్థం చేసినవారే మరియు ఖారీలు.

ఈ విషయాన్ని గూర్చి ఒక రచయిత ఇలా పేర్కొన్నాడు. అల్లాహ్ తాలా యొక్క ధర్మం ప్రపంచం మొత్తంను జయించాలని, ప్రజలందరు ఇస్లాం పతాకపు నీడలో చేరాలని, ఏకేశ్వరుడైన అల్లాహ్ భక్తిని ఎంచుకోవాలని, తద్వారా ఇహపర లోకాలలో వారు విజేయులు కావాలనే ఆకాంక్ష, అభిలాష ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు అనుక్షణం మరియు అన్నివేళలో ఉండేది. అందుకే వారు (స) ధార్మిక ప్రచార, శిక్షణ బాధ్యతకు చాలా ఎక్కువ ప్రాధాన్యతను ఇచ్చేవారు. ఇందుకు కోసం వారు (స) అన్ని అవకాశాలను అందిపుచ్చుకునేవారు. ఎంతపెద్ద త్యాగానికైన వెనుకడుగు వేసేవారు కాదు. ఈ కారణం చేతనే నజద్ వాసులు మరియు గ్రామీణ ప్రజల నుండి ఆపదలు ఎదురవుతాయిన తెల్సినకూడ వారు (స) అల్లాహ్‌పై నమ్మకాన్ని ఏర్పర్చుకోని అబూ బరాఅ కల్పించిన నమ్మకాన్ని చూసి అనుచరులతో కూడిన ఒక బృంధాన్ని వారితో పంపించారు. ఇంతపెద్ద నిర్ణయాన్ని వారు (స) కేవలం ఇస్లాం యొక్క సందేశాన్ని మరియు బోధనలను చేరవేయాలనే బాధ్యతను నెరవేర్చడం కోసం మరియు ఇస్లాంను విస్తరింపజేయు పవిత్ర సంకల్పంను ముందుకు తీసుకవెళ్ళడం కోసం తీసుకున్నారు.

మొత్తానికి సైన్యాధిపతి అయినా హజ్రత్ మున్జిర్ బిన్ అమర్ రజి బనూ సులైమ్‌కు చెందిన ఒక దారిచూపువాడు ముత్లబ్‌సల్మాతో కలిసి బయలుదేరినారు. వారు బియిరే మవూనా చేరుకున్న తరువాత శిభిరాలను ఏర్పాటు చేసుకున్నారు. హజ్రత్ అమర్ బిన్ ఉమయ్య జమ్రీ పర్యవేక్షణలో తమ జంతువులను మేతకోసం వదిలివేయడం జరిగింది. వారికి తోడుగా హారిస్ బిన్ సల్మా కూడ ఉన్నారు. ఇబ్నే హష్షామ్ హారిస్ కు బదులుగా మున్జిర్ బిన్ ముహమ్మద్ పేరును పేర్కొన్నారు. ఈ యుద్ధంను గూర్చి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఒక లేఖ కూడ మనకు లభిస్తుంది. ఆ లేఖను హుజూర్ (స) ఆమిర్ బిన్ తుఫైల్‌కు వ్రాసారు. ఆ లేఖలోని వివరాలు ఈ విధముగా ఉన్నాయి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆమిర్ బిన్ తుఫైల్‌కు లేఖ ఇవ్వమని ఒక లేఖను అనుచరులకు అందించారు. అతడు అబూ బరాఅ బిన్ మాలిక్ యొక్క సోదరుడి కుమారుడు. ఆమీర్ తెగకు చెందిన నాయకులలో ఒకడు. అహం మరియు గర్వం కల్గినవాడు. దాని వాస్తవం ఏమిటనగా, ఈ వ్యక్తి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సందేశాన్ని, సత్యాన్ని, నిజాయితిని మనస్ఫూర్తిగా అంగీకరించాడు. అంతేగాకా అతి త్వరలోనే ద్వీపరూపంలో ఉన్నటువంటి అరబ్‌మొత్తంపై రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు విజయం, అధికారం లభిస్తాయనే వాస్తవాన్ని కూడ అతడు బాగా అర్థం చేసుకున్నాడు. కాని ఈ మధ్యకాలంలో తాను కూడ అధిపతిగా కొనసాగాలని కలలు చూడసాగాడు. నేనే ముందుగా వెళ్ళి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఈ విషయమై ఎందుకు ఒప్పందాలు చేసుకోకూడదు అని అతని ఆలోచనలలో షైతాన్ శరీరాన్ని విరుచుకోసాగింది. కావున అతడు హుజూర్ (స) సన్నిధికి చేరుకొని ఇలా సంభాషించాడు. నగరవాసులపై నేను అధికారం చెలాయిస్తాను, గ్రామీణ ప్రాంత ప్రజలపై మీరు అధికారం చెలాయించండి లేదా మీ తరువాత నేను మీ ప్రతినిధిగా మరియు ఖలీఫాగా కొనసాగుతాను. లేనిచో ఘత్ఫాన్‌కు చెందిన 1000 ఎరుపు రంగు అశ్వదళ సైన్యంతో మరియు 1000 ఒంటెల సైన్యతో నేను మీతో యుద్ధం చేస్తాను. ఇక మీ ఇష్టం మీరే నిర్ణయించుకోండి అని అన్నాడు. అతడు మూడు షరతులను ప్రస్తావించాడు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అతని ఈ మూర్ఖత్వపు కోరికలను తోసిపుచ్చారు. ఎలాంటి సమాధానం ఇవ్వలేదు. కావున అతడు ఏమి చేయలేని స్థితిలో వెనుదిరిగి వెళ్ళిపోయాడు.

బియిరే మవూన సందర్భమును అవకాశంగా భావించి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆమిర్ బిన్ తుఫైల్‌కు ఇస్లాంను స్వీకరించమనే సందేశాన్ని పంపించాలను కున్నారు. కావున ఇందుకోసం హుజూర్ (స) ప్రత్యేకించి అతని పేరున అనుచరుల చేతిలో ఒక లేఖను పంపించారు. సైన్యాధిపతి అయినా హజ్రత్ ముంజిర్ బిన్ అమర్ రజి హజ్రత్ హర్రామ్ బిన్ మిల్హాన్‌కు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం లేఖను ఇస్తూ దానిని బనూ ఆమీర్ తెగనాయకుడైన ఆమిర్ బిన్ తుఫైల్‌కు ఇవ్వమని పంపించారు.

హజ్రత్ హర్రామ్ బిన్ మిల్హాన్ రజి తీసుకవెళ్ళుతున్న లేఖను గూర్చిన వివరాలు ఈ విధముగా గలవు. హజ్రత్ హర్రామ్ బిన్ మిల్హాన్ రజి తన ఇరువురు మిత్రులను తన వెంట తీసుకవెళ్ళారు. వారిలో ఒక అనుచరుడికి ఒక కాలు సరిగ్గాలేదు. ఆ అనుచరుడి పేరు కఅబ్ బిన్ జైద్. రెండవ మిత్రుని గూర్చి చరిత్రకారులలో అధికులు మౌనంగా ఉన్నారు. కాని బుఖారికి చెందిన విశ్లేషకులు ఫతహుల్ బారిలో రజీఈ యుద్ధ క్రమంను గూర్చి వివరిస్తూ రెండవ మిత్రుని పేరు ముంజిర్ బిన్ ముహమ్మద్ అని పేర్కొనడం జరిగినది. మొత్తానికి ఈ ముగ్గురు వ్యక్తులు బయలుదేరినారు. హజ్రత్ హర్రామ్ రజి తన ఇరువురు మిత్రులతో మీరు నా సమీపంలోనే ఉండాలి, నేను అతని వద్దకు వెళ్ళుతాను. ఒకవేళ అతడు నాకు రక్షణను ఇచ్చినచో పర్వాలేదు. ఒకవేళ అతడు నన్ను హత్యచేసినచో మీరు ఇరువురు మీ మిత్రుడి వద్దకు వెళ్ళండి అని ముందే చెప్పారు. ఆ తరువాత వారు స్వయముగా నిర్భయముగా అల్లాహ్ శత్రువైన ఆమిర్ బిన్ తుఫైల్ వద్దకు వెళ్ళారు. అతడు బనూ ఆమిర్‌కు చెందిన కొంత మంది ప్రజలతో కూర్చొని ఉన్నాడు. హర్రామ్ వారందరిని ఉద్దేశిస్తూ ఇలా అన్నారు. నేను మీకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం లేఖను చదివి వినిపించుటకు మీరు నాకు రక్షణను కల్పించగలరా?. హర్రామ్ వారితో సంభాషించసాగారు. మూసా బిన్ ఉఖ్బాకు చెందిన కథనములో ఈ విధముగా గలదు. హర్రామ్ వారి ముందు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం లేఖను చదవడం ప్రారంభిచారు. తారీఖే తిబ్రీలో ఈ విధముగా గలదు. హర్రామ్ వారిని ఉద్దేశిస్తూ సంభాషిస్తూ ఇలా అన్నారు. ఓ బియిరే మావూన్ ప్రజలారా! నేను మీ వద్దకు అల్లాహ్ యొక్క సందేశహరుడు సల్లల్లాహు అలైహి వసల్లం ప్రతినిధిగా వచ్చాను. అల్లాహ్ తప్ప మరొక ఆరాధ్యుడు లేదని మరియు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ దాసుడు మరియు సందేశహరుడు అని నేను సాక్ష్యం ఇస్తున్నాను. మీరు కూడ అల్లాహ్ మరియు అతని సందేశహరుడిని విశ్వసించుము. హర్రామ్ రజి గారి ఈ ప్రచార సందేశం కొనసాగుచుండగానే అక్కడ కూర్చున్నటువంటి దుష్టస్వభావికులు తమ దుష్టత్వములను ప్రదర్శించారు. వారు తమలోని ఒక వ్యక్తికి సైగలు చేశారు. అందుకు అతడు హర్రామ్ రజి వెనక భాగంనకు చేరుకున్నాడు. ఆపై ఈటతో దాడి చేశాడు. ఫలితముగా ఆ ఈట వెనుక భాగం నుండి ముందుకు దిగింది. మరొక కథనములో ఈ విధముగా గలదు. హర్రామ్ రజి ఆ లేఖను తీసుకోని ఆమిర్ బిన్ తుఫైల్ వద్దకు చేరుకున్నారు. అందుకు ఆ దుష్టుడు ఆ లేఖను చూడడానికి కూడ ఇష్టపడలేదు. అంతేగాకా వారి రజినుపై దాడి చేయించి వారిరజిను హతమార్చినాడు. మొత్తానికి హజ్రత్ హర్రామ్ రజి రావడం ఆలస్యమైనందున ముసల్మానులు వారిరజిని చూడడానికి వచ్చారు. కొంత దూరం రాగానే వారికి వారిపై దాడి చేయుటకు సిద్ధముగా ఉన్నటు వంటి ఒక సైన్యం ఎదురుపడింది. ఆ సైన్యం ముసల్మానులను ముట్టడించింది. శత్రువులు ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. యుద్ధం జరిగింది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులు వీరమరణంను పొందారు.

ఈ యుద్ధంలో హజ్రత్ ఆమిర్ బిన్ ఫహీర రజి వీరమరణం పొందిన ప్రస్తావన ఈ విధముగా పేర్కొనడం జరిగింది. వీరు హజ్రత్ అబూబకర్ రజి

నుండి స్వతంత్ర్యము పొందిన బానిస. వారికి ఆం హ(జత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హజ్రత్ అబూబకర్ రజిలతో కలిసి మదీనాకు ప్రస్థానం చేయు భాగ్యం లభించినది. వీరు కూడ బయిూరే మావూన్ యుద్ధంలో వీరమరణం పొందారు. బయిూరే మావూన్‌లో వీరు వీరమరణం పొందిన సమయంలో హజ్రత్ అమర్ బిన్ ఉమయ్య జమ్రీ రజి కూడ హత్య చేయబడ్డారు. ఆమిర్ బిన్ తుఫైల్ వారికి వీరమరణం పొందిన మరొక వ్యక్తిని చూపిస్తూ ఇతడు ఎవరు? అని అడిగాడు. అందుకు అమర్ బిన్ ఉమయ్య ఇతడు ఆమిర్ బిన్ ఫహీర అని సమాధానం ఇచ్చారు. ఆమిర్ బిన్ తుఫైల్ ఇలా అన్నాడు. ఆమీర్ బిన్ ఫహీర హత్య చేయబడిన తరువాత ఆకాశం వైపు వెళ్ళడాన్ని నేను చూశాను. వారి మరియు భూమి మధ్యలో ఆకాశం ఉండడం నేను ఇంకా చూస్తున్నాను. ఆ తరువాత వారు భూమిపైకి దింపబడ్డారు. ఆమిర్ బిన్ తుఫైల్ అప్పటి వరకు ఇంకా ఇస్లాంను స్వీకరించలేదు. అప్పుడే అతడు ఈ దృశ్యాన్ని చూశాడు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు వారిని గూర్చిన సమాచారం అందినది. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులు వీరమరణం పొందిన వార్తను అనుచరులకు వినిపించారు. మీ మిత్రులు వీరమరణంను పొందారు అని తెలిపారు. వారు తమ అల్లాహ్ తో ఈ విధముగా దుఆ చేశారు. ఓ మా అల్లాహ్! మా గురించి మా సోదరులకు ఈ విధముగా తెలియజేయుము. మేము నీతో సంతోషంగా ఉన్నాము మరియు నీవు మాతో సంతోషంగా ఉన్నావు. కావున అల్లాహ్ వారిని గూర్చి తెలియజేశాడు. ఇది సహీ బుఖారికి చెందిన కథనము.

హజ్రత్ ఆమీర్ బిన్ ఫహీర రజిను ఎవరు హత్య చేశారు అనే విషయంలో భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. కొన్ని కథనాలలో వారిని ఆమిర్ బిన్ తుఫైల్ యే హత్య చేశాడని గలదు. కాని మరికొన్ని కథనాలలో వారి రజిను జబ్బార్ బిన్ సల్మా అనే వ్యక్తి హత్య చేసినట్లు గలదు. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్‌హు హజ్రత్ ఆమిర్ బిన్ ఫహీర రజి గారి వీరమరణంను గూర్చి ప్రస్తావించుతూ ఇలా పేర్కొన్నారు.

ఇస్లాం ఖడ్గం బలంతో విజయాన్ని సాధించలేదు. ఇస్లాం కేవలం మనస్సును ప్రభావితం చేయునట్టి మరియు గుణగణాలలో ఉన్నతస్థాయి పరివర్తనంను తీసుకవచ్చునట్టి బోధనల కారణంగా విజయాన్ని సాధించింది. ఒక అనుచరుడు తాను ఇస్లాంను స్వీకరించుటకు గల కారణంను ఈ విధముగా తెలియజేశారు. నమ్మక ద్రోహానికి పాల్పడుతూ ముసల్మానులకు చెందిన 70 మంది ఖారీలను హత్య చేసిన తెగలో అనుకోకుండా హత్య జరిగిన రోజున అతిథుడిగా ఉన్నాను. ఆ తెగవారు ముసల్మానులపై దాడి చేసినప్పుడు కొందరు ముసల్మానులు ఎత్తైన మట్టి దిబ్బలపైకి వెళ్ళారు, మరి కొందరు ముసల్మానులు వారిని ఎదుర్కొన్నారు. నిజానికి శత్రువులు చాలా ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. ముసల్మానులు తక్కువ సంఖ్యలో ఉన్నారు. అది కూడ ఎలాంటి ఆయుధాలు లేకుండా, నిస్సహాయ స్థితిలో ఉన్నారు. అందువలన వారు ఒక్కొక్కరిగా ముసల్మానులందరిని హతమార్చినారు. చివరిలో కేవలం ఒకే ఒక అనుచరుడు మిగిలి ఉన్నాడు. ఆ అనుచరుడు ప్రస్థాన సమయంలో రసూలేకరీం సల్లల్లాహు అలైహి వసల్లంకు తోడుగా ఉన్నారు. మరియు హజ్రత్ అబూబకర్ రజియల్లాహు అన్‌హు గారి స్వతంత్ర బానిస. వారిపేరు ఆమీర్ బిన్ ఫహీర. చాలా మంది కలిసి వారిని పట్టుకున్నారు. ఒక వ్యక్తి బలంగా ఒక ఈటను వారి యదలోకి విసిరాడు. ఈట వారి శరీరంలోకి దిగడంతోనే వారు ఒక్కసారిగా ఫుజుత్ వ రబ్బిల్ కాఅబతి అని పలికారు. అనగా కాబా సంరక్షకుడి ప్రమాణం! నేను విజయం సాధించాను. ఈ ఘటనను తెల్పునట్టి వ్యక్తి ఇలా వ్రాసాడు, అతడు ముసల్మానుడు కాదు. ఆ సమయంలో నేను అతని నోటి నుండి ఆ పదాన్ని వినగానే చాలా ఆశ్చర్యపోయాను. నేను మనస్సులో ఇలా అనుకున్నాను. ఈ వ్యక్తి తన భార్య, పిల్లల నుండి దూరంగా ఉన్నాడు, తన బంధువుల నుండి దూరంగా ఉన్నాడు, ఇంత పెద్ద కష్టంలో చిక్కుకున్నాడు. ఈటను అతని యదలోకి విసరడం జరిగింది. అయినా కూడ అతడు చనిపోతూ ఏదైన పలికినచో అది కేవలం కాబా సంరక్షకుడి ప్రమాణం నేను విజయాన్ని సాధించాను అని మాత్రమే పలికాడు. ఈ వ్యక్తి పిచ్చివాడా?. మరల ఇలా తెలిపాడు. ఆ తరువాత నేను కొంత మందిని అతని నోటి వెంట ఆ వాక్యము ఎందుకు వెలువడింది?, ఆ వాక్యమునకు అర్థమేమిటి? అని అడిగాను. అందుకు వారు నీకు వీరిని గూర్చి తెలియదు. వీరు ముసల్మానులు. నిజానికి పిచ్చోళ్ళు. వీరు ఎప్పుడైతే దైవమార్గంలో మరణిస్తారో అప్పుడు వారి పట్ల వారి దేవుడు ప్రీతి చెందాడని, తాము విజయాన్ని సాధించామని భావిస్తుంటారు. ఆ వ్యక్తి మరల ఇలా తెలిపాడు. ఆ విషయం నాపై ఎంతటి ప్రభావాన్ని చూపిందనగా, నేనే స్వయముగా వారి కేంద్రానికి వెళ్ళి వారిని చూస్తాను, వారి మతంను గూర్చి అధ్యాయణం చేస్తాను అని నిశ్చయించుకున్నాను. మరల ఇలా తెలిపాడు. కావున నేను మదీనాకు చేరుకున్నాను. బోధనలను తెలుసుకున్న తరువాత ఇస్లాంను స్వీకరించాను. ఈ ఘటనను గూర్చి అనుచరులు ఇలా తెలిపారు. ఒక వ్యక్తి యదలో ఈటను విసరడం జరిగింది. అతడు తన స్వగ్రామం నుండి చాలా దూరంలో ఉన్నాడు. అతని బంధువు మిత్రులు ఎవరు అతనికి తోడుగా లేరు. అయినా కూడ అతని నోటి నుండి ఫుజ్‌తూ వ రబ్బిల్ కాఅబతి అని పలికాడు. ఆ వాక్యము అతనిపై ఎంతటి ప్రభావాన్ని చూపిందనగా అతడు ఈ ఘటనను ఎప్పుడు వినిపించిన మరియు ఆ క్రమంలో **ఫుజ్‌తూ వ రబ్బిల్ కాఅబతి** అనే వాక్యము వరకు చేరుకున్న ఆ ఘటన యొక్క ప్రభావం వలన ఒక్కసారిగా ఆ అనుచరుడి శరీరం కంపించిపోయేది. కన్నుల వెంట కన్నీరు కారేది. మొత్తానికి ఇస్లాం తన ప్రత్యేకతల వలన విస్తరించింది. కాని ఖడ్గం వలన కాదు అని హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి తెలిపారు.

హజ్రత్ ఆమీర్ బిన్ ఫహీర వీరమరణం పొందుతున్నప్పుడు వారి నోటి నుండి వెలువడిన పదాలు **ఫుజ్‌తు వ రబ్బిల్ కాఅబతి మరియు ఫుజ్‌తు వల్లాహి.** ఇలా రెండు రకాల పదాలు వెలువడినట్లుగా కథనాలు గలవు. ఈ పదాలే ఇతర అనుచరుల నోటి నుండి కూడ వెలువడినాయి. కావున ఈ విషయాన్ని గూర్చి హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు తాలా అన్‌హు కూడ ప్రస్తావించారు. వారు రజి ఇలా తెలిపారు.

చరిత్రను చూసినచో మనకు తెలియునదేమనగా, అనుచరులు యుద్ధాలలో ఎంతటి ఉత్సాహంతో పాల్గొనేవారనగా, యుద్ధంలో వీరమరణం పొందడంలోనే వారికి పూర్తి సంతృప్తి మరియు ఆనందం కల్గేదని అర్థమవుతుంది. ఒకవేళ వారికి యుద్ధంలో ఏదైన కష్టం ఎదురైనచో వారు దానిని కష్టముగా భావించేవారు కాదు. దానిని వారు సౌఖ్యమని భావించేవారు. కావున చరిత్రను చూసినచో అనేక మంది అనుచరులతో ఇలాంటి ఘటనలే చోటు చేసుకున్నట్లుగా మనకు తెలుస్తుంది. అనగా దైవ మార్గంలో వీరమరణం పొందడంలోనే నిజమైన జీవిత పరమార్థం ఉన్నదని భావించేవారు. ఉదా॥ ఒక ఘటనను చూసినచో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మధ్య అరబ్‌లో ఉన్నటు వంటి తెగలవారికి ఇస్లాం సందేశాన్ని అందించుటకు ఖుర్‌ఆన్ కంఠస్తం చేసిన అనుచరులను పంపించారు. వారిలో హజ్రామ్ బిన్ మిల్హాన్ రజి ఇస్లాం సందేశాన్ని తీసుకోని ఆమీర్ తెగ నాయకుడైన ఆమిర్ బిన్ తుఫైల్ వద్దకు వెళ్ళారు. మిగిలిన అనుచరులు కొద్ది దూరంలో బస చేశారు. ముందుగా ఆమిర్ బిన్ తుఫైల్ మరియు అతని తెగవారు మోసపూరితమైన విధానంలో స్వాగతం పలికారు. ఆ తరువాత ఆ అనుచరుడు నమ్మకంతో వారి మధ్యలో కూర్చోని, ప్రచారం చేస్తున్నప్పుడు వారిలోని కొందరు దుష్టులు ఒక దుర్మార్గుడికి సైగ చేశారు. అతడు సైగను చూడగానే హజ్రామ్ బిన్ మిల్హాన్ రజిపై వెనకనుండి ఈటతో దాఢి చేశాడు. ఫలితముగా వారు రజి క్రిందపడిపోయారు. నేలపై పడుతున్నప్పుడు వారి నోటి నుండి ఒక్కసారిగా అల్లాహు అక్బర్, ఫుజ్‌తు వ రబ్బిల్ కాఅబతి అని పలికారు. అనగా కాబా సంరక్షకుడి ప్రమాణం! నేను మోక్షాన్ని పొందాను. ఆ తరువాత ఆ దుష్టులు మిగిలిన అనుచరులను చుట్టు ముట్టారు, వారిపై దాడి చేశారు. ఆ సమయంలో హజ్రత్ అబూబకర్ రజి స్వతంత్ర బానిస అయినా ఆమిర్ బిన్ ఫహీర ప్రస్తావన వస్తుంది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రస్థానం చేయుచున్నప్పుడు వీరు కూడ తోడుగా ఉన్నారు. వీరిని గూర్చిన ప్రస్తావన ఇలా గలదు. వారి హత్యచేసిన హంతకుడు తరువాత ఇస్లాంను స్వీకరించాడు. అతడు తాను ఇస్లాంను స్వీకరించుటకు గల కారణము ఆమిర్ బిన్ ఫహీరను హతమార్చునప్పుడు వారి నోటి నుండి వెలువడిన **ఫుజ్‌తు వల్లాహి** అనే పదాలే అని తెలిపాడు. అనగా అల్లాహ్ ప్రమాణం! నేను నా లక్ష్యాన్ని చేరుకున్నాను. ఈ ఘటనలను మనకు తెల్పునదేమనగా, అనుచరులు మరణ విషయంలో బాధపడడానికి బదులుగా సంతోషించేవారు అని అర్థమవుతుంది. హజ్రత్ ఆమిర్ బిన్ ఫహీర రజిను హత్య చేసిన వ్యక్తి జబ్బార్ బిన్ సల్మా తరువాత ఇస్లాంను స్వీకరించాడు. తాను ఇస్లాం వైపు ఆకర్షితుడు కావడానికి గల కారణమును అతడే స్వయముగా ఈ విధముగా తెల్పినాడు. బయిూరే మావూన్ రోజున నేను ఆమిర్ బిన్ ఫహీర రెండు భుజాల మధ్యలో గురి చూసి ఈటను విసిరాను. ఈట ముందు భాగం వారి వీపు భాగం నుండి యద భాగంలోకి రావడాన్ని చూశాను. ఆ తరుణంలో వారు **ఫుజ్‌తు వల్లాహి** అని పలుకడాన్ని విన్నాను. అనగా అల్లాహ్ ప్రమాణం! నేను విజయాన్ని సాధించాను. ఆ పదాలు నా చెవుల నుండి నా మనస్సులోకి చేరుకున్నాయి. ఈ పదాల యొక్క అర్థం ఏమిటి?, భళా! అతనికి ఏ విజయం చేకూరింది?. నేను అతనిని హత్య చేశాను కదా! అని నేను ఆలోచనలో పడ్డాను. నేను ఈ ఆలోచనలతోనే జహాక్ బిన్ సఫ్యానీ కలాబీ అనే ఒక ముసల్మానుడి వద్దకు వెళ్ళాను. అతనికి మొత్తం ఘటనను గూర్చి వివరించాను. ఆ తరువాత ఆ పదాల అర్థంను అడిగాను. అతడు ఈ

విధముగా తెలిపాడు. అతనికి విజయం లభించడం అనగా అతడు స్వర్గమును పొందాడని అర్థం. ఆ విషయాన్ని విన్న తరువాత నేను ఇలా అన్నాను. నిజముగా దేవుని ప్రమాణం! అతడు విజయాన్ని పొందాడు. ఆ తరువాత ఆ ముసల్మానుడు నన్ను ఇస్లాం స్వీకరించమని ఆహ్వానించాడు. అందుకు నేను ఇస్లాంను స్వీకరించాను.

ఈ యుద్ధంను గూర్చి అనగా బయిరే మవూనాను గూర్చి హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు ఇలా పేర్కొన్నారు.

ఒక బావి వలన బయిరే మవూనా అని పేరు గాంచిన ఆ ప్రాంతానికి ఈ అనుచరులు చేరుకోగా, వారిలో హజ్రత్ అనస్ బిన్ మాలిక్ రజి గారి మామగారైన హర్రామ్ బిన్ మిల్హాన్ ఆс హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నుండి తీసుకవచ్చిన ఇస్లాం సందేశాన్ని తీసుకోని ఆమిర్ తెగనాయకుడు మరియు అబూ బరా ఆమిరి సోదరుడి కుమారుడైన ఆమిర్ బిన్ తుఫైల్ వద్దకు వెళ్ళారు. మిగిలిన అనుచరులు ఆ ప్రాంతంలో ఉన్నారు. హర్రామ్ బిన్ మిల్హాన్ ఆс హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి రాయభారిగా ఆమిర్ బిన్ తుఫైల్ మరియు అతని మిత్రుల వద్దకు చేరుకోగా, ముందుగా వారు మోసపూరితముగా స్వాగతం పలికారు. ఆ తరువాత వారు అనగా హర్రామ్ బిన్ మిల్హాన్ నిర్భయముగా కూర్చొని వారికి ఇస్లాం సందేశాన్ని అందిజేయసాగారు. హర్రామ్ బిన్ మిల్హాన్ ప్రశాంతంగా కూర్చొని ఇస్లాం సందేశాన్ని ప్రచారం చేస్తున్నప్పుడు వారిలో నుండి కొందరు దుష్టులు ఒక వ్యక్తికి సైగలు చేసి ఈ అమాయక రాయభారిని వెనక నుండి ఈటతో దాడి చేయించారు. అందుకు వారు అక్కడే కుప్పకూలిపోయారు. ఆ సమయంలో హర్రామ్ బిన్ మిల్హాన్ నోటి నుండి అల్లాహు అక్బర్ ఫుజ్తు వ రబ్బిల్ కాఅబతి అనగా అల్లాహు అక్బర్, కాఅబా సంరక్షకుడి ప్రమాణం! నేను నా లక్ష్యాన్ని చేరుకున్నాను. అనే పదాలు వెలువడ్డాయి. ఆమిర్ బిన్ తుఫైల్ ఆс హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం రాయభారిని హత్య చేయించడమే కాకుండా మిగిలిన ముసల్మానులందరిని కూడ చంపివేయాలని ఆమిర్ తెగకు చెందిన ప్రజలను రెచ్చగొట్టాడు. అందుకు వారు ముసల్మానులు అబూ బరా అభయంలో ఉండగా మేము వారిపై దాడి చేయలేమని సమాధానం ఇచ్చారు. అప్పుడు ఆమిర్ సులైమ్ తెగకు చెందిన రాఇల్, జక్వాన్, అసియ్యా మొ॥ (బుఖారి కథనములో పేర్కొన్నట్లుగా ఈ తెగల వారు ఆс హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి ఒక బృంధంగా వెళ్ళారు) తెగల వారిని తమతో కలుపుకున్నాడు. వీరందరు కలిసి ముసల్మానులకు చెందిన ఆ అమాయక మరియు తక్కువ సంఖ్యలో గల బృంధంపై దాడికి పాల్పడ్డారు. ఆ దుర్మార్గులు తమ వైపు రావడాన్ని చూసిన ముసల్మానులు వారితో మాకు మీతో ఎలాంటి శత్రుత్వం లేదు. మేము రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు పంపిన ఒక పని మీద వచ్చాము. అంతేగాని మేము మీతో యుద్ధం చేయడానికి రాలేదు అని సమాధానం ఇచ్చారు. కాని ఆ దుర్మార్గులు మాత్రం ఎవరి మాటను వినకుండా తమ ఖడ్గాలను చేతపట్టుకొని ముసల్మానులను హతమార్చినారు.

దుష్టులు ఎల్లప్పుడు ఇలాగే వ్యవహరించారు. బయిరే మవూన అమర వీరులను గూర్చి ఈ విధముగా పేర్కొనడం జరిగింది.

తదుపరి కాలపు యుద్ధ వీరులందరి ఏకాభిప్రాయమేమనగా, బయిరే మవూన యుద్ధంలో హజ్రత్ అమర్ బిన్ ఉమయ్యా జమ్రీ మరియు కఅబ్ బిన్ జైద్ లు కాకుండా మిగిలిన అనుచరులందరు వీరమరణం పొందారు. హజ్రత్ కాఅబ్ బిన్ జైద్ బయిరే మవూనా యుద్ధంలో గాయపడ్డారు, ఖందఖ్ యుద్ధంలో మృతి చెందారు. అదే విధముగా హజ్రత్ అమర్ బిన్ ఉమయ్యా ముఆవియా కాలంలో మృతి చెందారు. ఈ యుద్ధంలో పాల్గొన్న అనుచరుల పేర్లను జీవిత రచయితలు గాని, చరిత్రకారులు గాని ఎక్కడ పేర్కొనలేదు. కాని వారు వీరమరణం పొందిన సుమారు 29 మంది అనుచరుల పేర్లను పొందుపర్చడం జరిగింది. ఆ యుద్ధంను గూర్చి ప్రచురించబడుతున్నప్పుడు వారి పేర్లు కూడ ప్రచురించబడుతాయి. ఇప్పుడు నేను వారి పేర్లను ప్రస్తావించడం లేదు. 29 మంది పేర్లు ఉన్నాయి. చాలా పెద్ద పట్టికనే ఉన్నది.

మొత్తానికి ప్రాణాలతో ఉన్నటు వంటి అనుచరులను గూర్చి ఈ విధముగా పేర్కొన్నారు.

హర్రామ్ బిన్ మిల్హాన్ ఆс హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి రాయభారిగా ఆమిర్ బిన్ తుఫైల్ మరియు అతని మిత్రుల వద్దకు చేరుకోగా, ముందుగా వారు మోసపూరితముగా స్వాగతం పలికారు. ఆ తరువాత వారు అనగా హర్రామ్ బిన్ మిల్హాన్ నిర్భయముగా కూర్చొని వారికి ఇస్లాం సందేశాన్ని అందిజేయసాగారు. హర్రామ్ బిన్ మిల్హాన్ ప్రశాంతంగా కూర్చొని ఇస్లాం సందేశాన్ని ప్రచారం చేస్తున్నప్పుడు వారిలో నుండి కొందరు దుష్టులు ఒక వ్యక్తికి సైగలు చేసి ఈ అమాయక రాయభారిని వెనక నుండి ఈటతో దాడి చేయించారు. అందుకు వారు అక్కడే కుప్పకూలిపోయారు. ఈ క్రమంలోనే వారు తమ బృంధ సభ్యులతో దూరంగా అటు ఇటుగా వెళ్ళారు. వారు దూరం నుండే తమ శిభిరాల వైపు చూశారు. అక్కడ గ్రద్ధలు గుంపులు గుంపులుగా తిరగడం కనిపించింది. వారు ఆ ఎడారి సంకేతాలను బాగా అర్థం చేసుకునేవారు. వెంటనే వారు అక్కడ యుద్ధం జరిగిందని అర్థం చేసుకున్నారు. తిరిగి వచ్చి చూడగా దుష్ట అవిశ్వాసులు దుష్టత్వం, రక్తపాతం కన్నుల ముందు కనిపించసాగింది. దూరం నుండే ఆ దృశ్యాలను చూసి, ఇకపై మనం చేయాలి? అనే అంశంను గూర్చి పరస్పరం చర్చించుకున్నారు. వారిలో ఒకరు మనం ఇక్కడి నుండి వెంటనే వెళ్ళిపోవాలి. మదీనా చేరుకోని ఆс హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు దుర్ఘటనను గూర్చి తెలియజేయాలి అని సలహా ఇచ్చారు. కాని రెండవ అనుచరుడు ఈ సలహాను అంగీకరించలేదు. పైగా మన నాయకుడు మున్జిర్ బిన్ అమర్ వీరమరణం పొందిన ప్రాంతం నుండి నేను పారిపోలేను అని అన్నారు. ఆ తరువాత ఆ అనుచరుడు ముందుకు వెళ్ళారు, ఇంకా ముందుకు చేరుకోని వారితో పోరాడుతూ వీరమరణం పొందారు.

ఇది సీరత్ ఖాతమున్నబియ్యీన్‌కు చెందిన ఆధారం.

హజ్రత్ అమర్ బిన్ ఉమయ్యా జమ్రీ రజి కాకుండా మరొక వికలాంగ అనుచరుడు కూడ ప్రాణాలతో ఉన్నట్లు గలదు. ఆ అనుచరుడి పేరు కాఅబ్ బిన్ జైద్. కొన్ని కథనాల ద్వారా తెలియునదేమనగా, అవిశ్వాసులు వారిపై కూడ దాడి చేశారు. వీరు హర్రామ్ బిన్ మిల్హాన్‌కు తోడుగా ఉన్నారు. వారు తీవ్రముగా గాయపడ్డారు. అవిశ్వాసులు వారిని మృతుడిగా భావించి వదిలివేశారు. వాస్తవానికి వారు తీవ్రముగా గాయపడినప్పటికి వారిలో ఇంకా కొనఊపిరి ఉన్నది. వారిని వీరమరణం పొందిన వారి మృతదేహాల మధ్యలో నుండి బయటికి తీయడం జరిగింది. ఆ తరువాత కూడ వారు ప్రాణాలతోనే ఉన్నారు. చివరికి ఖంధఖ్ యుద్ధంలో వీరమరణం పొందారు.

హజ్రత్ అమర్ బిన్ ఉమయ్యరజి బంధించబడిన ఆంశంను గూర్చి ఈ విధముగా గలదు. హజ్రత్ అమర్ బిన్ ఉమయ్యా బంధించబడ్డారు. శత్రువులు అడిగిన ప్రశ్నకు హజ్రత్ అమర్ రజి తాను బనూ నజీర్ తెగకు చెందినవాడిని అని సమాధానం ఇచ్చారు. అప్పుడు ఆమిర్ బిన్ తుఫైల్ అమర్ రజిను పట్టుకొని వారి నుదుటిపై గల వెంట్రుకలను కత్తిరించాడు. ఆపై తన తల్లి ఒక బానిసను విడిచి పెడుతాను అని మొక్కుకున్నందున అతడు తన తల్లి తరుపున వారిని వదిలివేశాడు. అరబ్‌లు ఎవరినైన బంధించిన తరువాత అతనిని విడిచిపెట్టాలనుకున్నప్పుడు లేదా అతనితో మంచిగా వ్యవహరించాలని నిశ్చయించుకున్నప్పుడు అట్టి వ్యక్తి నుదుటి పై గల వెంట్రుకలను కత్తిరిస్తారు. ఆ తరువాత వారు అమర్ బిన్ ఉమయ్యా అక్కడి నుండి బయలుదేరి ఒక నీడనిచ్చు పెద్ద చెట్టు వద్ద సేదతీర్చుకొనుటకు కూర్చున్నారు. ఆ సమయంలో మరో ఇద్దరు వ్యక్తులు అక్కడికి వచ్చారు. అనగా హజ్రత్ అమర్ రజి వద్దకు వచ్చి కూర్చున్నారు. అమర్ రజి వారి ఇరువురిని గూర్చి అడిగి తెలుసుకున్నారు. అందుకు వారు తాము ఆమిర్ తెగకు చెందినవారిగా చెప్పారు. మరొక కథనము ప్రకారం తాము సులైమ్ తెగకు చెందినవారిగా చెప్పినట్లు గలదు. వారి ఇరువురు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఒప్పందం చేసుకున్నారు. అందువలన వారి ఇరువురికి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అభయాన్ని ప్రకటించారు. కాని అమర్ బిన్ ఉమయ్యకు ఆ ఒప్పందంను గూర్చి తెలియదు. అమర్ రజి వారు ఇరువురు పడుకునే వరకు వేచి చూశారు. వారు ఇరువురు పడుకోగానే అమర్ రజి వారి ఇరువురిని హతమార్చినాడు. ఆ సమయంలో వారి మెదడులో వారి ద్వారా వారు అమీర్ తెగవారి నుండి అనుచరుల ప్రతీకారం తీర్చుకున్నాను అనే ఆలోచన మాత్రమే గలదు. ఆ తరువాత వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సమీపంనకు చేరుకోని ఆ ఘటనను గూర్చి తెలియజేశారు. ఆపై ఆ ఇరువురిని హతమార్చిన విషయాన్ని కూడ తెలిపారు. అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు. నీవు ఆ ఇరువురు వ్యక్తులను హతమార్చినావా?. ఇప్పుడు వారి ఇరువురికి పరిహారం చెల్లించవలసి వచ్చింది. ఆ తరువాత హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి ఇరువురి పేరున పరిహారం చెల్లించారు. ఆ తరువాత ఆс హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులు రిజ్వానుల్లాహ్ అజ్మయీన్‌ల మరణంను గూర్చి ఇలా అన్నారు. ఇది అబూ బరాఅ పని. ఇందుకే నేను అనుచరులను అతని వెంట పంపడానికి ఇష్టపడలేదు. ఈ తెగల వారు అనుచరులకు ఎక్కడ ఎలాంటి నష్టాన్ని కల్గజేస్తారో అనే భయం నాకు ముందు నుండే ఉన్నది.

తన సోదరుడి కుమారుడైన ఆమిర్ బిన్ తుఫైల్ తాను ఇచ్చిన అభయ,రక్షణ

వాగ్దానాలకు భంగం కల్గజేశాడని అబూ బరాఅకు తెలిసినప్పుడు అతనికి చాలా బాధ కల్గింది. అతని వలన రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులకు జరిగిన నష్టం వలన తీవ్రమనస్థాపానికి గురైనాడు. అందువలన అబూ బరాఅ కుమారుడైన రబీఅ తన పిన్నాన్న కుమారుడైన ఆమిర్ బిన్ తుఫైల్‌పై దాడి చేశాడు. రబీఅ ఆమిర్‌పై ఈటతో దాడి చేశాడు. ఫలితముగా అది అతని తొడ భాగంలో గ్రుచ్చుకున్నది. ఆమిర్ గట్టిగా అరుస్తూ ఇలా అన్నారు. ఒకవేళ నేను చనిపోయినచో నా ప్రతీకారం అబూ బరా తీసుకుంటాడు. ఒకవేళ నేను ప్రాణాలతో ఉన్నట్లైయితే నేనే నా ప్రతీకారంను తీర్చుకుంటాను. మొత్తానికి అమరబ్ బిన్ తుఫైల్ అట్టి దాడి తరువాత కూడ ప్రాణాలతో బయటపడ్డాడు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం శాపనార్థం అతడికి తగిలింది. అందువలన అతడు తావూన్ వ్యాధికి గురైనాడు. అవిశ్వాస స్థితిలోనే అతడు చనిపోయాడు. మొత్తానికి అబూ బరాఅ కూడ అట్టి పాపములో పాలుపంచుకున్నవాడైనాడు. అతడు ముందుకు వచ్చి అలా జరుగకుండా చూడవలసింది. ప్రజలను అడ్డుకోవలసింది. కాని అలా చేయలేదు. ఇక అబూ బరా అనగా ఆమిర్ బిన్ మాలిక్ విషయానికి వచ్చినచో ఈ విషయంలో రెండు రకాల కథనాలు లభిస్తాయి. కొందరు ధార్మిక పండితులు అతనిని అనుచరులలో పేర్కొన్నారు. ఈ క్రమంలోనే ఒక కథనములో ఈ విధముగా గలదు. అబూ బరాఅ బిన్ మాలిక్ బనూ బకర్ మరియు బనూ జాఫర్‌కు చెందిన 25 మందితో కలిసి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి వచ్చాడు. కావున దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆమిర్ బిన్ మాలిక్ రజి మరియు జహాక్ బిన్ సఫ్యాన్ కలాబీలను బనూ బకర్ మరియు బనూ జాఫర్ తెగలపై జకాత్, సద్కా సేకరులుగా నియమించారు. ఈ కథనము ద్వారా తెలియునదేమనగా అతడు తరువాత ఇస్లాంను స్వీకరించాడు. కాని ఇతర కథనాల దృష్ట్యా చూసినచో అబూ బరాఅ ముసల్మానుడు కాలేదు అని గలదు. మొత్తానికి ఇలా రెండు రకాల కథనాలు లభిస్తాయి. హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఇలా తెలిపారు.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హుజూర్ (స) గారి అనుచరులకు రజీఈ ఘటన మరియు బయిరే మవూన ఘటనల సమాచారం ఇంచు మించుగా ఒకే సమయంలో అందినది. ఆ ఘటన వలన హుజూర్ (స) చాలా బాధ కల్గింది. కథనాలలో ఈ విధముగా గలదు. ఎంతటి తీవ్రమైన బాధ కల్గిందనగా అలాంటి బాధ అంతకు ముందుగాని, ఆ తరువాత గాని ఎన్నడు కలుగలేదు. నిజముగా 80 మంది అనుచరులను మోసం చేస్తూ ఒక్కసారిగా దాడి చేసి హతమార్చడం, అనుచరులలో కూడ ఎక్కువ మంది ఖుర్ఆన్ కంఠస్తులు కావడం, పైగా వారందరు నిరుపేద కుటుంబాలకు మరియు నిస్వార్థ స్వభావం చెందినవారు కావడం తీవ్రంగా కలిచివేసింది. అరబ్‌కు చెందిన పాశవిక సాంప్రదాయం ప్రకారంగా చూసిన కూడ ఇది సాధారణ ఘటనగా పేర్కొనలేము. స్వయముగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఈ వార్త ఒక విధముగా తన 80 మంది కుమారుల మరణవార్తను పోలినట్లుగా తలపించినది. మరొక మాటలో చెప్పదలచినచో అంతకు మించికూడ కలిచివేయవచ్చును. ఎందుకనగా ఒక ప్రాపంచిక వ్యక్తి ప్రాపంచిక బాంధవ్యాలు ఎంతటి ప్రీతిని కల్గిస్తాయో అంతకంటే ఎక్కువగా ఒక ఆధ్యాత్మిక వ్యక్తికి ఆధ్యాత్మిక బాంధవ్యాలు ప్రీతికి కల్గిస్తాయి. కావున ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఆ దుర్ఘటనల వలన చాలా బాధ కల్గింది కాని ఇస్లాం మాత్రం సహనంను పాటించమని ఆదేశిస్తుంది కావున హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ వార్తలను వినడంతోనే ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజీవూన్ అని పలికారు. ఆపై ఇది అబూ బరాఅ చేసిన పని ఫలితం, నిజానికి నేను వీరిని పంపించుటకు సిద్ధముగా లేకుంటిని. నజద్ ప్రజల విషయంలో నాకు అపనమ్మకమే ఉన్నది అనే ఆ పదాలను పలుకుతూ హుజూర్ (స) మౌనంగా ఉండిపోయారు.

అరబ్‌కు చెందిన తెగల ప్రజల హృదయాలలో ఇస్లాం మరియు ఇస్లాం అనుయాయుల పట్ల ఎంతటి ఈర్ష్య , అసూయ నిండియున్నదో బయిరే మవూన్ మరియు రజీఈ ఘటనలు తెలియజేస్తున్నాయి. ఈ క్రమంలో వారు ఇస్లాంకు వ్యతిరేకముగా అత్యంత హేయమైన పన్నాగం కోసం అబద్ధం, ద్రోహం, మోసం వంటి వాటిని కూడ వాడకుండ ఉండలేక పోయారు. మరోవైపు ముసల్మానులు ఎంతో చురుకుగా, ముందుచూపుతో వ్యవహరించినప్పటికి కొన్నిసార్లు తమ విశ్వాసపు సదుద్దేశంలో వారు బలైపోతూనే ఉన్నారు. ఖుర్ఆన్ కంఠస్థం చేసినవారు, క్రమం తప్పకుండా నమాజ్‌లను చదువేవారు, తహజ్జుద్ సల్పేవారు, మస్జిద్‌కు చెందిన ఒక కోనలో కూర్చొని అల్లాహ్‌ను స్మరించుకునేవారు, పైగా పేదరికం వలన, స్వాభిమానం వలన ఆకలి దప్పికలతో ఉండే ఈ అనుచరులను ఆ దుర్మార్గులు ధర్మంను నేర్పించండి అనే కారణంను చూపి తమ ప్రాంతానికి పిలిపించుకున్నారు. అతిథుల రూపంలో వారు వారి ప్రాంతానికి చేరుకున్నప్పుడు ఎంతో కఠినత్వంతో వారి ప్రాణాలను తీశారు. ఆ ఘటనల వలన ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు కల్గిన బాధ ఎంతైన దానిని తక్కువ అని చెప్పుకోలేము. అయినా కూడ హుజూర్ (స) రజీఈ మరియు బయిరే మవూనా ఘటనలకు ప్రతీకారం తీర్చుకోవడానికి ఎలాంటి చర్యలు చేపట్టలేదు.

రజీఈ మరియు బయిరే మవూన ఘటనల తరువాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక నెల రోజులు తమ నమాజ్‌లలో విలపిస్తూనే ఉన్నారు. ఒక కథనము ప్రకారంగా చూసినచో రజీఈ ఘటన మరియు బయిరే మవూన్ ఉదాంతం కు చెందిన భయంకరమైన వార్తలు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఒకే రాత్రిలో చేరాయి. ఆ రెండు ఘటనలలో అనుచరులను మోసపూరితంగా, ద్రోహానికి పాల్పడుతూ హతమార్చడం జరిగింది. రజీఈలో కేవలం 10 మంది అనుచరులు మాత్రమే వీరమరణం పొందగా, బయిరే మవూన్‌లో 70 మంది అనుచరులు వీరమరణం పొందారు. ఈ 70 మందిలో కేవలం ఇరువురు అనుచరులు మాత్రమే ప్రాణాలతో తిరిగి వచ్చారు. అందుకే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు బయిరే మవూనా ఘటనపై తీవ్రమైన బాధ, చింతన, ఆందోళన కలిగాయి. వాటిని ఈ కథనము ద్వారా అంచనా వేసుకోవచ్చును. ఆ కథనమును హజ్రత్ అనస్ రజి ఇలా తెలిపారు. బయిరే మవూనాలో వీరమరణం పొందిన అనుచరుల విషయంలో తీవ్ర దిగ్భ్రాంతి చెందినంతగా మరే సందర్భములో కూడ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తీవ్ర దిగ్భ్రాంతికి గురికాలేదు.

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక నెల రోజుల పాటు ఫజర్ నమాజ్‌లో విలపించారు. ఆ క్రమంలో రాఇల్, జక్వాన్, బనూ లైహాన్‌ల తెగల వారిని శపిస్తూ ఉన్నారు. హజ్రత్ అనస్ బిన్ మాలిక్ ఇలా ఉల్లేఖించారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం రాఇల్ మరియు జక్వాన్ తెగలపై ఒక నెల రోజుల వరకు శపిస్తూ వచ్చారు. సహీ ముస్లింలో వారికి వ్యతిరేకముగా చేసిన దుఆ పదాలు ఈ విధముగా గలవు.

ఓ అల్లాహ్! బనూ లైహాన్, రాఇల్, జక్వాన్‌ను శపించుము. అదే విధముగా అసియ్యా పై కూడ. వారు అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల అవిధేయతను ప్రదర్శించారు. ఘఫ్ఫార్ తెగ వారిని అల్లాహ్ తాలా క్షమించుగాకా!. అదే విధముగా అస్లం తెగవారిని అల్లాహ్ తాలా సురక్షితముగా కాపాడుగాకా!.

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి రజీఈ మరియు బయిరే మవూన దుర్ఘటనలకు చెందిన వార్తలు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు చేరిన విషయాన్ని గూర్చి ప్రస్తావించుతూ ఇలా తెలిపారు.

ఆ దుర్వార్త వచ్చిన రోజు నుండి నిరంతరం 30 రోజుల వరకు ప్రతి రోజు ఫజర్ నమాజ్‌లో హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు ఎంతో దు:ఖముతో రాఇల్, జక్వాన్, అసియ్యా మరియు బనూ లైహాన్‌ల పేర్లను ఉచ్ఛరిస్తూ అల్లాహ్ తాలా సన్నిధిలో ఈ విధముగా దుఆ చేసేవారు. ఓ నా ప్రియమైన అల్లాహ్! నీవే మా స్థితిని చూసి కనికరించుము. ఇస్లాం శత్రువుల బలాన్ని అడ్డుకొనుము. ప్రత్యేకించి నీ ధర్మాన్ని అంతం చేయాలని చూస్తూ ఎంతో కర్కశంగా, కఠినముగా అమాయక ముసల్మానులను హతమార్చినవారిని.

ఇది బయిరే మవూనకు చెందిన ఘటన. ఇది యుద్ధం. నేను ఎల్లప్పుడు దుఆల వైపు శ్రద్ధ కల్పించినట్లుగా ఇప్పుడు కూడ కల్పిస్తున్నాను. పీడితుల కొరకు , పీడిత ఫలస్తీనీయుల కొరకు దుఆలు కొనసాగిస్తూ ఉండండి. అల్లాహ్ తాలా దౌర్జన్యపరులను త్వరగా నాశనం చేయుగాకా!. అనుచరులను హతమార్చినట్లుగానే అమాయక ప్రజానికాన్ని కూడ హతమార్చుతున్నారు. మోసపూరితముగా, ఒకసారి ఒకచోటికి పంపిస్తారు, మరొసారి మరొక చోటికి పంపిస్తున్నారు. అక్కడ బాంబులను కురిపిస్తున్నారు. అల్లాహ్‌యే కరుణించుగాకా!.

ప్రపంచ పరిస్థితుల కోసం కూడ దుఆలు చేయండి. చాలా వేగంగా వినాశనం వైపు పరుగు తీస్తుంది ఈ ప్రపంచం. యుద్ధ వాతవరణం చాలా వేగంగా విస్తరిస్తుంది. అల్లాహ్ తాలా అహ్మదీయులను కూడ యుద్ధ దుష్ప్రభావాల నుండి కాపాడుగాకా!. వారి చెడు నుండి కాపాడుగాకా!.

పాకిస్తాన్‌కు చెందిన అహ్మదీయుల కోసం కూడ ప్రత్యేకించి దుఆలు చేయండి. ప్రస్తుతం వారి కొరకు కష్టాలు పెరిగిపోతున్నాయి. అల్లాహ్ తాలా కరుణించుగాకా!. దుష్టుల నుండి విముక్తిని కల్గించుగాకా!.

# జుమా ప్రసంగము

ఈ రోజు బనూ నజీర్ యుద్ధంను గూర్చి కొన్ని విషయాలను మీ ముందు ప్రస్తావించుతాను. బనూ నజీర్ తెగ యొక్క పరిచయంను చూసినచో మదీనాలోని యూదులకు చెందిన ఒక వంశీకులు వీరు. కొందరు చరిత్ర కారులు బనూ నజీర్‌ను ఖైబర్ లో ఉన్నటువంటి యూదుల ఒక తెగగా పేర్కొన్నారు. వారి నగరాన్ని జహ్రా అని పిలవడం జరుగుతుంది.

బనూ నజీర్ తెగకు చెందిన ప్రాంత విస్తీర్ణ వివరాలను చూసినచో మస్జిద్ ఖుబా నుండి ఈశాన్యం దిశలో సగం మైలు దూరంలో ఉన్నది. మదీనా మధ్య భాగంలో ప్రవేశించునప్పుడు వీరి తెగ ముందు ఎదురుపడుతుంది. ఆ ప్రాంతం నుండి మస్జిద్ ఖుబా కొద్ది దూరంలోనే దక్షణం దిశలో ఉంటుంది.

బదర్ యుద్ధం తరువాత మరల ఖురైష్‌లు మదీనాకు చెందిన యూదులకు మరొక లేఖ వ్రాసారు. అందులో "మీ వద్ద ఆయుధాలు ఉన్నాయి. మీరు కోటలను కల్గియున్నారు. కావున మీరు అక్కడ ఉన్న మా నగరవాసులతో యుద్ధం చేయండి లేనిచో మేమే మీపై యుద్ధాన్ని ప్రకటించి మీ పురుషులను హత్యచేస్తాము, మీ భార్య పిల్లలను బానిసలుగా బంధిస్తాము" అని వ్రాసారు. ఈ లేఖ మదీనాకు చెందిన యూదులకు అందిన తరువాత బనూ నజీర్ తెగవారు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంను మోసం చేయాలని నిశ్చయించుకున్నారు.

హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం బనూ నజీర్ తెగ వద్దకు చేరుకున్న సమయానికి హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తోడుగా 10 మంది అనుచరుల కంటే తక్కువ సంఖ్యలోనే ఉన్నారు. వారు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఏర్పాటు చేసిన సమావేశంలోనే ప్రజల మధ్యలో కూర్చున్నారు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ కూర్చున్నారు. ఆ తరువాత వారితో చర్చించారు. హజ్రత్ అమర్ రజి చేత హత్యచేయబడిన వారి పరిహారం చెల్లించు విషయంలో తమకు (సల్లల్లాహు అలైహి వసల్లంకు) సహాయం చేయమని కోరారు.

చివరిలో నేను పాకిస్తాన్‌కు చెందిన అహ్మదీయుల కోసం దుఆలు చేయమని ప్రత్యేకముగా సూచిస్తున్నాను. వారితో నేడు మరల కఠినముగా వ్యవహరిస్తున్నారు. అల్లాహ్ తాలా అతి త్వరగా పాకిస్తాన్‌కు చెందిన అహ్మదీయులకు ఆ దుష్టుల నుండి విముక్తిని కల్గించుగాకా!. అక్కడ పరిస్థితులు కూడ మన కొరకు బాగుండును గాకా!. చిన్న చిన్న విషయాలకే కేసులు పెట్టడం, ఇబ్బందులకు గురి చేయడం జరుగుతుంది.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 14 జూన్ 2024, (14 ఎహ్‌సాన్ 1404 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ
أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ- بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ. اَلرَّحْمٰنِ الرَّحِيْمِ. مٰلِكِ يَوْمِ الدِّيْنِ.
إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ. اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ.
صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّالِّيْنَ.

ఈ రోజు బనూ నజీర్ యుద్ధంను గూర్చి కొన్ని విషయాలను మీ ముందు ప్రస్తావించుతాను. బనూ నజీర్ తెగ యొక్క పరిచయంను చూసినచో మదీనాలోని యూదులకు చెందిన ఒక వంశీకులు వీరు. కొందరు చరిత్ర కారులు బనూ నజీర్‌ను ఖైబర్ లో ఉన్నటువంటి యూదుల ఒక తెగగా పేర్కొన్నారు. వారి నగరాన్ని జహ్రా అని పిలవడం జరుగుతుంది. **(సీరతుల్ హలబియ, సంపుటి 2, పుట 356, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ లిబ్నాన్)**

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు ప్రస్థానం చేసి వచ్చిన సమయంలో బనూ నజీర్ తెగకు నాయకుడిగా హుయ్యా బిన్ అఖ్‌తబ్ కొనసాగుచుండెను. అతని తాత ముత్తాతలలో 6వ తరానికి చెందిన వారిలో నజీర్ బిన్ నహామ్ అనే పేరుగల వ్యక్తి ఉండేవాడు. కావున అతని పేరుతోనే ఈ తెగ ఏర్పడినట్లు చెప్పబడుతుంది. విశ్వాసుల తల్లి అయినా హజ్రత్ సఫియా రజియల్లాహ్ అన్‌హా గారు ఈ బనూ నజీర్ తెగకు చెందిన నాయకుడైన హుయ్యా బిన్ అఖ్‌తబ్ యొక్క కూతురు. చారిత్రాత్మక గ్రంథాలలో ఈ విధముగా లిఖించారు. హుయ్యా బిన్ అఖ్‌తబ్ యొక్క వంశపారం పరంపర హజ్రత్ మూసా అలైహిస్సలాం గారి సోదరుడైన హజ్రత్ హారూన్ అలైహిస్సలాం వరకు చేరుతున్నది. హుయ్యా వంశ పారంపర్యంలో అనేక మంది మహోన్నతులకు ప్రవక్తృత్వపు భాగ్యము లభించింది. అందువలన అతడు ఎంతో గొప్పగా, గర్వంగా ప్రజలతో ఇలా అనేవాడు. అల్లాహ్ తాలా ఈ ప్రపంచంలో మాపై అనుగ్రహించాడు. మరియు పరలోకంలో కూడ మాపై కరుణను కురిపిస్తాడు, దయను అనుగ్రహిస్తాడు. అతడు మాకు మా పాపముల వలన కొన్ని రోజులు మాత్రమే శిక్షిస్తాడు. ఆ తరువాత చివరికి స్వర్గమే మా గృహము అవుతుంది అని అనేవాడు. అతనికి ఉన్నటు వంటి ఈ వంశ పరువు, ప్రతిష్ఠల వలనే హుయ్యా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి బోధనలను పట్టించుకోలేదు.

బనూ నజీర్ తెగకు చెందిన ప్రాంత విస్తీర్ణ వివరాలను చూసినచో మస్జిద్ ఖుబా నుండి ఈశాన్యం దిశలో సగం మైలు దూరంలో ఉన్నది. మదీనా మధ్య భాగంలో ప్రవేశించునప్పుడు వీరి తెగ ముందు ఎదురుపడుతుంది. ఆ ప్రాంతం నుండి మస్జిద్ ఖుబా కొద్ది దూరంలోనే దక్షణం దిశలో ఉంటుంది.

**(దాయిరే మాఅరూఫ్, సీరత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సంపుటి 7, పేజి 171-172, ప్రచురణ బజమే ఇఖ్బాల్, లాహోర్ 2022)**

బనూ నజీర్ యుద్ధం హిజ్రి 4వ సంవత్సరం రబీఉల్ అవ్వల్ మాసంలో జరిగింది. మరొక కథనము లో ఈ యుద్ధం ఉహద్ యుద్ధం కంటే ముందే జరిగిందని గలదు. ఇమాం బుఖారి రహ్మ గారు కూడ ఈ విధముగానే పేర్కొన్నారు. అదే విధముగా ఇమాం బుఖారి గారు మరల ఇలా వ్రాసారు. ఇబ్నే ఇస్‌హాఖ్ దృష్టిలో ఈ యుద్ధం ఉహద్ మరియు బయిరే మవూన యుద్ధాల తరువాత జరిగినట్లు పేర్కొన్నారు. ఇక మిగిలిన వారి విషయానికి వచ్చిన ఇబ్నే కసీర్ మరియు ఇతర అనేక మంది రచయితలు, జీవిత చరిత్రకారులు బనూ నజీర్ యుద్ధం ఉహద్ యుద్ధం తరువాత చోటు చేసుకున్నది అనే పేర్కొన్నారు.

**(సీరతుల్ హలబియా, సంపుటి 2, పేజి 357, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ లిబ్నాన్)(సహి బుఖారి, కితాబుల్ ముఘాజి, బాబ్ హదీసు బనీ నజీర్)**

బనూ నజీర్ యుద్ధం జరగడానికి గల కారణాలను తెల్పుచూ ఇలా పేర్కొన్నారు. మక్కాకు చెందిన ఖురైష్‌లు బదర్ యుద్ధం కంటే ముందే అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిన్ సులూల్ మరియు ఔస్ మరియు ఖజ్‌రజ్ తెగలకు చెందిన ఇతర అన్యారాధులకు ఒక లేఖ వ్రాసారు. ఆ సమయంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాలోనే ఉన్నారు. ఆ లేఖలో " మీరు మా నగరవాసులకు ఆశ్రయాన్ని ఇచ్చారు. మదీనాలో మీ సంఖ్యయే ఎక్కువగా ఉన్నది. మేము ప్రమాణపూర్వకముగా తెల్పుచున్నాము, మీరు వారితో యుద్ధం చేయండి లేదా వారిని మీ నగరం నుండి బహిష్కరించండి. లేనిచో అరబ్‌లమైన మేమందరం ఏకమై మీపై యుద్ధం ప్రకటిస్తాము. మీ యుద్ధవీరులతో పోరాడుతాము, మీ భార్య పిల్లలను హత్యచేస్తాము. " అని వ్రాసారు. మక్కాకు చెందిన ఆ అవిశ్వాసులు ఈ

లేఖను మదీనాకు చెందిన నాయకులకు వ్రాసారు. ఈ లేఖ ఇబ్నే ఉబై మరియు ఇతరులకు అందినదో, అప్పుడే వారు ఒకరు మరొకరికి ఈ లేఖను గూర్చి సందేశాన్ని చేరవేసుకున్నారు. ఆ క్రమంలోనే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి అనుచరులతో యుద్ధం చేయాలని సంకల్పించుకున్నారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఈ విషయం తెలియగానే హుజూర్ (స) అనుచరులతో కూడిన ఒక బృందాన్ని తీసుకొని వారిని కలిసారు. అనగా మదీనాకు చెందిన నాయకులను. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వారితో ఇలా అన్నారు. ఖురైష్‌లకు మిమ్ములను బెదిరిస్తూ లేఖ వ్రాసారని తెలిసింది. ఆ లేఖతో మీరు మోసపోకూడదు. మిమ్ములను మీరు మోసం చేసుకోకూడదు. మీరు స్వయముగా మీ సోదరులు మరియు సోదరీమణులు, కుమారులు, కుమార్తెలతోనే యుద్ధం చేయుదురా?. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఈ మాటలు వినగానే వారికి వాస్తవం అర్థమైనది. కావున వారు తమ ఆలోచనలను వదిలివేశారు. ఆపై ఎవరి పనులలో వారు నిమగ్నమై పోయారు. అలా మక్కాకు చెందిన ఖురైష్‌ల బెదిరింపులు ఎలాంటి ఫలితాన్ని ఇవ్వకుండానే వృథా అయిపోయాయి.

బదర్ యుద్ధం తరువాత మరల ఖురైష్‌లు మదీనాకు చెందిన యూదులకు మరొక లేఖ వ్రాసారు. అందులో "మీ వద్ద ఆయుధాలు ఉన్నాయి. మీరు కోటలను కల్గియున్నారు. కావున మీరు అక్కడ ఉన్న మా నగరవాసులతో యుద్ధం చేయండి లేనిచో మేమే మీపై యుద్ధాన్ని ప్రకటించి మీ పురుషులను హత్యచేస్తాము, మీ భార్య పిల్లలను బానిసలుగా బంధిస్తాము" అని వ్రాసారు. ఈ లేఖ మదీనాకు చెందిన యూదులకు అందిన తరువాత బనూ నజీర్ తెగవారు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంను మోసం చేయాలని నిశ్చయించుకున్నారు. ఎందుకనగా ఎంత త్వరగా ముసల్మానుల ఆధిపత్యాన్ని, బలాన్ని అంతం చేస్తే తమకు అంత మంచిది అని యూదులకు చెందిన తెగలు మొదటి నుండి కూడ అవకాశం కోసమే ఎదురు చూడసాగాయి. అందువలన వారు నవూజు బిల్లాహ్ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను ఏ విధముగా హత్య చేయాలి? అని పన్నాగాలు వేయడం ప్రారంభించారు. ఈ క్రమంలోనే వారు ఒక ప్రణాళికను రచించి హుజూర్ (స)కు ఈ విధముగా " మీరు 30 మంది అనుచరులతో రండి, మా 30 మంది పండితులు కూడ మీ వద్దకు వస్తారు. ఇరువురు ఇరువురి ప్రాంతాల మధ్యన ఉన్నటు వంటి ఒక ప్రాంతాన్ని ఎంచుకుందాము. అక్కడే కూర్చుందాము. అనగా ఇరువురికి ఆమోదయోగ్యమైన ఒక ప్రాంతంలో భేటి అవుదాము. వారు అనగా మా 30 మంది పండితులు మీ బోధనలను వింటారు, వారు అనగా ఆ యూద పండితులు మీ బోధనలను విని, ఒకవేళ మీ ప్రవక్తుత్వంను బలపర్చినచో, మిమ్ములను విశ్వసించినచో మేము కూడ మిమ్ములను విశ్వసించుతాము" అని ఒక సందేశాన్ని పంపించారు. కావున తదుపరి రోజున హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం 30 మంది అనుచరులతో కలిసి బయలు దేరినారు. అదే విధముగా యూదులకు చెందిన 30 మంది పండితులు కూడ హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు చేరుకున్నారు. యూదులు అలా బహిరంగ ప్రాంతానికి బయలుదేరుతున్నప్పుడు ఒకరు మరొకరితో ఇలా అనుకున్నారు. మీరు ఏ విధముగా వారిపై దాడి చేయగలరు?. వాస్తవానికి హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తోడుగా 30 మంది అనుచరులు కూడ ఉంటారు. ఆ 30 మందిపై దాడి చేయడం చాల కష్టమైన పని. ఎందుకనగా వారు హుజూర్ (స) కోసం తమ ప్రాణాలను అర్పించుటకు సిద్ధముగా ఉంటారు. అందుకు యూదులు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంకు మరొక సందేశాన్ని ఈ విధముగా పంపించారు. ఈ 60 మంది వ్యక్తులు మనకు ఏ విధముగా తీర్మాణం, న్యాయాన్ని చేయగలరు. అందుకని మీరు 3 వ్యక్తులను మీతో తీసుకరండి మేము కూడ ముగ్గురు పండితులను తీసుకవస్తాము. వారు మీ సందేశాన్ని వింటారు. అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం కేవలం ముగ్గురు అనుచరులనే తమతో రావడానికి సుముఖతను తెలిపారు. యూదుల నుండి కూడ ముగ్గురు పండితులు వచ్చారు. ఆ యూదుల వద్ద చురకత్తులు ఉన్నాయి. వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంపై దాడి చేయుటకు వచ్చారు. మొత్తానికి హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం బయలుదేరినారు. అలా హుజూర్ (స) మార్గ మధ్యలో ఉండగానే బనూ నజీర్ తెగకు చెందిన ఒక పుణ్యాత్మురాలు ఒక అన్సారీ ముసల్మానుడికి బనూ నజీర్ తెగవారు పన్నిన కుట్రను గూర్చి, వారు ఏ విధముగా హుజూర్ (స)ను మోసం చేయాలనుకున్నారో వివరముగా తెల్పింది. కావున ఆ అన్సారీ ముసల్మానుడు వెంటనే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి పరుగెత్తుకుంటూ వెళ్ళి యూదుల కుట్రను గూర్చి తెలియజేశారు. అలా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం యూదుల వద్దకు చేరుకోవడానికి ముందే వాస్తవం తెలవడం వలన మదీనాకు తిరిగి వచ్చారు. **(సబీలుల్ హుదా వర్రిషాద్, సంపుటి 4, పేజి 317, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ లిబ్నాన్ 1993)**

ఈ యుద్ధానికి గల మరొక కారణాన్ని ప్రస్తావించుతూ ఒక రచయిత ఇలా పేర్కొన్నాడు. బనూ నజీర్ తెగవారు రహస్యముగా ఖురైష్‌లకు ఒక సందేశాన్ని పంపించారు. ఆ సందేశం ద్వారా వారురసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు వ్యతిరేకముగా యుద్ధం చేయమని ఖురైష్‌లను రెచ్చగొట్టడమే కాకుండా ముసల్మానుల కొన్ని బలహీనతలను గూర్చి కూడ వారికి వ్రాసిపంపారు. ఈ ఘటన ఖురైష్‌లు ముసల్మానులతో యుద్ధం చేయడం కోసం ఉహద్ పర్వత ప్రాంతంలో గుడారాలను ఏర్పాటు చేసుకున్న సమయంలో చోటు చేసుకున్నది. ఈ కారణాన్ని కేవలం మూసా బిన్ ఉక్బా ఒక్కరే ప్రస్తావించారు. మరి కొన్ని కథనాల దృష్ట్యా చూసినచో ఉహద్ యుద్ధానికి ముందు యూదులు మక్కాకు చెందిన ఖురైష్‌లను పదే పదే రెచ్చగొట్టసాగారు. దాని ఫలితముగానే ఉహద్ యుద్ధం భీకరముగా జరిగింది.

**(దాయిరే మాఅరూఫ్, సీరత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సంపుటి 7, పేజి 175-176, ప్రచురణ బజమే ఇఖ్బాల్, లాహోర్ 2022)**

ఈ యుద్ధానికి గల మరొక ప్రధానమైన మరియు త్వరితగతికి గల కారణంను ఈ విధముగా పేర్కొన్నారు. బియారే మవూనా నుండి తిరిగి వస్తున్నప్పుడు హజ్రత్ అమర్ బిన్ ఉమయ్య జమ్రీ రజి బనూ ఆమిర్‌కు చెందిన ఇద్దరు వ్యక్తులను హత్య చేశారు. నిజానికి ఆ ఇరువురితో ముసల్మానులు ఒప్పందం కుదుర్చుకున్నారు. కావున వారి పరిహారంను చెల్లించవలసి యుండెను. ఈ క్రమంలోనే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బనూ నజీర్ తెగ వారి వద్దకు వెళ్ళారు. **(సీరతుల్ హలబియ్య, సంపుటి 2, పేజి 357, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ లిబ్నాన్ )** ఎందుకనగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం యూదులతో చేసుకున్న ఒప్పందంలో ఒక ఒప్పందమేమనగా **అన్ యుఆవినూహు ఫి ద్దియాతి** అనగా వారు పరిహారం చెల్లించు విషయంలో ముసల్మానులకు సహాయం అందించెదరు.

**(దాయిరే మాఅరూఫ్ సీరత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సంపుటి 7, పేజి 172, ప్రచురణ బజమే ఇక్బాల్, లాహోర్ 2022)**

ఈ ఘటనను గూర్చి వివరాలు నేను ముందుగా తెల్పినట్లుగా బియారే మవూన వివరాలలో తెలిపాను. అవేమనగా, హజ్రత్ అమర్ బిన్ ఉమయ్య జమ్రీ రజి బియారే మవూన నుండి తిరిగి వస్తున్న క్రమంలో ఖనాత అనే ప్రాంతానికి చేరుకున్నారు. ఈ ఖనాత అనే ప్రాంతం మదీనా మరియు ఉహద్ ప్రాంతాల మధ్యలలో ఉంది. ఈ ఖనాత మదీనాకు చెందిన మూడు ప్రముఖ లోయలలో ఒకటి. ఈ ప్రాంతంలో పుష్కలంగా వ్యవసాయం సాగు చేయబడుతుంది. ఆ సమయంలో బనూ ఆమిర్ తెగకు చెందిన ఇద్దరు వ్యక్తులు వారిని కలిసారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో వారు ఒప్పందం చేసుకున్నారు. హజ్రత్ అమర్ రజి వారిని వారి పూర్వాపరాలను గూర్చి అడిగి తెలుసుకున్నారు. అందుకు వారు తమ వివరాలను తెలియజేశారు. ఈ ఇరువురు వ్యక్తులు కూడ వారితోనే ఉన్నారు. ఆ తరువాత వారు నిద్రిస్తున్న సమయంలో హజ్రత్ అమర్ బిన్ ఉమయ్య జమ్రీ రజి వారిపై దాడి చేసి వారిని హతమార్చినాడు. ఆ తరువాత వేగంగా

| వర్తమాన ఖలీఫా వాఖ్యములు | "అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు. " (జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*





రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకోని జరిగిన విషయాన్ని తెలియజేశారు. అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం నీవు చాల తప్పు పని చేశావు. వారు మనతో ఒప్పందం కుదుర్చుకున్నారు, వారికి మనం అభయాన్ని ఇచ్చాము అని అన్నారు. హజ్రత్ అమర్ బిన్ ఉమయ్య జమ్రీ రజి ఆ ఒప్పందంను గుర్చి నాకు ఏమి తెలియదు, నేను వారిని అన్యారాధులుగానే భావించాను, పైగా వారి జాతి ప్రజలు మనవారిని మోసం చేశారు అని సమాధానం ఇచ్చారు. హజ్రత్ అమర్ రజి వారి సామాగ్రిని మరియు దుస్తువులను కూడ వెంట తీసుక వచ్చారు. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి సామాగ్రిని, దుస్తువులను వారి బంధువు మిత్రులకు అప్పగించమని ఆదేశించారు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆయా సామాగ్రిని వారి పరిహారంతో పాటు పంపించారు. ఆ తరువాత హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం శనివారం రోజున బనూ నజీర్ తెగవైపు బయలు దేరినారు. మస్జిద్ ఖుబాలో నమాజ్ చదివారు. ముహాజిర్ మరియు అన్సార్‌లకు చెందిన కొంత మంది అనుచరులు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తోడుగా ఉన్నారు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం బనూ నజీర్ తెగ వద్దకు చేరుకున్న సమయానికి హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తోడుగా 10 మంది అనుచరుల కంటే తక్కువ సంఖ్యలోనే ఉన్నారు. వారు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఏర్పాటు చేసిన సమావేశంలోనే ప్రజల మధ్యలో కూర్చున్నారు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ కూర్చున్నారు. ఆ తరువాత వారితో చర్చించారు. హజ్రత్ అమర్ రజి చేత హత్యచేయబడిన వారి పరిహారం చెల్లించు విషయంలో తమకు (సల్లల్లాహు అలైహి వసల్లంకు) సహాయం చేయమని కోరారు.

**(సబీలుల్ హుదా వర్రిషాద్, సంపుటి 4, పేజి 318, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ లిబ్నాన్ 1993) (ఫ్రాంగ్ సీరత్ పేజి 239, ప్రచురణ జవార్ అకాడమీ కరాచి)**

ఈ యుద్ధానికి గల కారణాలను గుర్చి హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు ఇలా వ్రాసారు. ఈ రచన ద్వారా ఇంకా కొంచం స్పష్టత మనకు కనిపిస్తుంది. “ ఈ యుద్ధానికి గల కారణాలను వివరించడంలో చరిత్రకారులు మరియు రచయితలు చాలా కారణాలను పేర్కొన్నారు. ఈ కారణాల వలన ఈ యుద్ధ కాలపు సమయ ప్రస్తావనలో కూడ వ్యత్యాసం ఏర్పడింది. హజ్రత్ మియాం సాహెబ్ గారు ఇలా పేర్కొన్నారు. ఇబ్నే ఇస్‌హాఖ్ మరియు ఇబ్నే సఅద్‌లను నేను ఈ విషయంలో ఎలాంటి పరిశీలన లేకుండానే అనుసరించాను. వారు బనూ నజీర్ యుద్ధాన్ని ఉహద్ మరియు బయిరే మవూన యుద్ధం తరువాత జరిగినట్లుగా పేర్కొన్నారు. మరియు అందుకు గల కారణాలను వారు ఈ విధముగా తెలిపారు. అమర్ బిన్ ఉమయ్య బిన్ జమ్రీరజిను అవిశ్వాసులు బయిరే మవూన ఘటనలో ఖైదీ చేసిన తరువాత విడిచి పెట్టారు. వారు మదినాకు తిరిగి వస్తున్న క్రమంలో వారికి మార్గమధ్యలో బనూ ఆమిర్ తెగకు చెందిన ఇద్దరు వ్యక్తులు కలిసారు. వారు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఒప్పందం చేసుకోని వెళ్ళుతున్నారు. కాని అమర్ రజికు వారు చేసుకున్న ఒప్పందంను గుర్చి తెలియక పోవడంతో సమయాన్ని చూసి వారు బయిరే మవూనాలో వీరమరణం పొందిన అనుచరుల ప్రతీకారంగా ఆ ఇరువురు వ్యక్తులను హతమార్చినారు. బనూ ఆమిర్ తెగకు చెందిన నాయకుడు ఆమిర్ బిన్ తుఫైల్ కారణంగానే ఆ అనుచరులు వీరమరణం పొందారు. .......నిజానికి బనూ ఆమిర్ తెగ ప్రజలు ఈ హత్యాకాండలో పాల్గొనకుండ దూరంగా ఉన్నారు.” అనగా ఆ తెగవారు దాడి చేయలేదు. కాని వారు మోసం చేశారు అందువలనే అలా జరిగింది కావున వారిని వీరు తమ శత్రువులుగా భావించి, వారి ఇరువురిని హతమార్చినారు. “ అమర్ బిన్ ఉమయ్య రజి మదీనాకు చేరుకోని జరిగిన ఘటనను గుర్చి వివరముగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలియజేశారు. అదే విధముగా మార్గమధ్యలో ఆ ఇరువురిని హత్య చేసిన విషయాన్ని కూడ తెలిపారు. హుజూర్ (స) కు ఆ ఇరువురు వ్యక్తుల హత్య గుర్చితెలియగానే హుజూర్ (స) అమర్ బిన్ ఉమయ్య రజి చేసిన ఆ పనికి చాలా అయిష్టతను ప్రదర్శించారు. ఆపై ఇలా అన్నారు. వారు మనతో ఒప్పందం చేసుకున్నారు. ఆ తరువాత హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ ఇరువురు మృతుల రక్తపాతానికి పరిహారంను వెంటనే వారి కుటుంబ సభ్యులకు పంపించారు. కాని బనూ ఆమిర్ ప్రజలు బనూ నజీర్ ప్రజలతో మిత్ర సంబంధాలు నెలకొల్పుతున్నారు, బనూ నజీర్ ప్రజలు ముసల్మానులతో మిత్ర సంబంధాలను నెలకొల్పుతున్నారు. అందువలన ఒప్పందం ప్రకారం ఆ హత్యకు పరిహారం చెల్లించుటలో బనూ నజీర్ ప్రజలు కూడ భాగస్వాములే అవుతారు. ” ఎందుకనగా వారికి బనూ నజీర్‌తో మరియు ముసల్మానులతో ఒప్పందం గలదు. అందువలన వారు కొంత భాగాన్ని చెల్లించవలసి ఉంటుంది. కొంత పరిహారాన్ని వారు కూడ చెల్లించవలసి ఉంటుంది. “ ఈ కారణం వలన హుజూర్ ” ఈ క్రమంలో “తమ కొంత మంది అనుచరులతో కలిసి బనూ నజీర్ ప్రజల వద్దకు వెళ్ళారు. వారికి మొత్తం ఘటనను తెలియజేశారు. ఆపై పరిహారం చెల్లించు క్రమంలో వారి భాగంను చెల్లించమని కోరినారు. ” పొరపాటున వారు హతమార్చబడినారు. కావున వారికి పరిహారం చెల్లించాలి. మేము మా భాగాన్ని చెల్లిస్తున్నాము. మీరు కూడ మాతో ఒప్పందం చేసుకున్నారు కావున మీరు కూడ మీ భాగాన్ని ఒప్పందం ప్రకారం చెల్లించండి అని కోరినారు.

మరల ఇలా వ్రాసారు. “...ఈ కథనాన్ని అనేక మంది చరిత్రకారులు అనుసరించారు. చివరికి ఈ కథనమే చారిత్రాత్మక గ్రంథాలలో ప్రచురించబడింది. ప్రాచుర్యం పొందింది. కాని ఈ కథనానికి భిన్నముగా ఇమాం జుహరి రహ్మగారి ఒక కథనము సహీ హదీస్‌లలో పొందుపర్చడం జరిగింది. అదేమనగా బదర్ యుద్ధం తరువాత (అనగా ప్రత్యేకించి ఫలాన సంవత్సరం, ఫలాన నెల అని మాత్రం ఖచ్చితముగా చెప్పలేదు ) మక్కాకు చెందిన నాయకులు బనూ నజీర్ తెగవారికి ఒక లేఖ వ్రాసారు. అందులో “ మీరు ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) మరియు ముసల్మానులతో యుద్ధం చేయండి. లేనిచో మేము మీతో యుద్ధం చేస్తాము. ” అని వ్రాసారు. అందువలన బనూ నజీర్ తెగవారు పరస్పరం చర్చించుకోని ఏదో ఒక కారణంను చూపి అవకాశం ఏర్పర్చుకొని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను హత్య చేయాలని నిశ్చయించుకున్నారు. అందుకోసం వారు హుజూర్ (స)ను ఏదో ఒక పని పేరుతో తమ వద్దకు పిలిపించుకోని, అక్కడే అవకాశాన్ని కల్పించుకోని హుజూర్ (స)ను హత్యచేయాలని పన్నాగాన్ని రచించారు. ఈ క్రమంలోనే వారు హుజూర్ (స)కు “ మేము మీతో మా ధార్మిక పండితులను మాట్లాడించాలని అనుకుంటున్నాము. ఒకవేళ మీ సత్యత బహిర్గతమైనచో మేమందరం అక్కడే విశ్వసించుతాము. కావున మీరు మా యందు దయతలచి మీతో పాటు 30 మంది అనుచరులను తోడుగా తీసుకోని రండి. మా వైపు నుండి 30 మంది ధార్మిక పండితులు వస్తారు. ఆ తరువాత చర్చించుకుందాం ” అనే సందేశాన్ని పంపించారు. కాని వారు ఒకవైపు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు సందేశాన్ని పంపించారు. మరోవైపు తమ పన్నాగంను పకడ్బందిగా అమలు పర్చడం కోసం అన్ని ఏర్పాట్లను సిద్ధము చేసుకున్నారు. అనగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వచ్చిన తరువాత ఆ యూదులతోనే “ ధార్మిక పండితులతో” వారి వద్ద దాచిపెట్టిన చురకత్తులతో అవకాశాన్ని చూసుకొని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై దాడి చేసి హత్య చేయాలని గట్టి ఏర్పాట్లను చేసుకున్నారు. కాని బనూ నజీర్ తెగకు చెందిన ఒక పుణ్యాత్మురాలు బంధుత్వ పరంగా తనకు సోదరుడు అయ్యే అన్సారీ అనుచరుడికి తమ తెగవారి దురాలోచనలను గుర్చి సమయానికి ముందే తెలియజేసింది. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అప్పుడే ఇంటి నుండి బయలు దేరుతున్నారు. కావున ఈ విషయం తెలియగానే వెంటనే ఇంటికి తిరిగి వచ్చారు. ఆపై వెంటనే యుద్ధానికి ఏర్పాట్లు చేయమని ఆదేశించారు. అలా అనుచరులతో కూడిన ఒక బృందాన్ని తమవెంటతీసుకోని బనూ నజీర్ కోటల వైపు బయలుదేరినారు. అక్కడికి చేరుకోవడంతోనే వారిని ముట్టడించారు. ఆపై వారి నాయకులకు “ ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా మీరు మరల నూతనముగా ఒప్పందం చేసుకోని ఇకపై ఇలాంటి వాగ్దాన భంగములను, ద్రోహములను చేపట్టమని నమ్మకం కల్గించేవరకు మిమ్ములను మదీనాలో ఉండనీయడం ఉత్తమం కాదు ”

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)


Love for All Hatred for None
99493-56387
Prop:Muhammad Saleem
MASROOR HOTEL
TEA,TIFFIN,MEALS,CHICKEN-BIRYANI,FAST-FOOD AVAILABLE HERE
Near Naidu Petrol Pump, Khammam Rd. Warangal (Telengana)
Mohammad Saleem (Naib Ameer Zila Jamat Ahmadiyya Warangal (Telengana)

అనే సందేశాన్ని పంపించారు. కాని యూదులు ఒప్పందం చేసుకోమని బహిరంగముగానే తిరస్కరించారు. ఫలితముగా యుద్ధం ప్రారంభమైనది. బనూ నజీర్ తెగవారు చాలా గర్వంము ప్రదర్శిస్తూ తమ కోటలలో కూర్చుండిపోయారు. ” అనగా చాలా దురాహంకారమును ప్రదర్శిస్తూ, గర్వాన్ని చూపిస్తూ తమ కోట ధ్వారాలను మూసివేసి తాము శక్తివంతులము అని కోటలోపల కూర్చున్నారు. “ మరుసటి రోజున హుజూర్ (స)కు యూదుల మరొక తెగ అయినా బనూ ఖురైజ ప్రజలు కూడ తిరుగుబాటు చేయబోతున్నారు అనే మరొక సమాచారం అందినది. లేదా హుజూర్ (స) స్వయముగా రాయబారుల ద్వారా తెలుసుకున్నారు. అందువలన హుజూర్ (స) తమ అనుచరుల బృందంలోని కొందరిని తమ వెంట తీసుకవెళ్ళి బనూ ఖురైజాకు చెందిన కోటల వైపు ప్రయాణించి, ఆయా కోటలను ముట్టడించారు. తమ రహస్యం బహిర్గతమైనదని తెలుసుకున్న బనూ ఖురైజా తెగవారు భయపడ్డారు, ఆపై క్షమాపణలను కోరారు. వారు మరల ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో శాంతి, సామరస్యలతో ఉంటామని, పరస్పరం సహకరించుకుంటామని నూతన ఒప్పందం చేసుకున్నారు. అందువలన హుజూర్ (స) వారి కోటల ముట్టడిని రద్దు చేసి తిరిగి బనూ నజీర్ కోటల వద్దకు వచ్చారు. కాని బనూనజీర్ ప్రజలు మాత్రం క్రమంగా తమ మొండితనంలో శత్రుత్వంలో అలాగే ఉండిపోయారు. ఫలితముగా ఒక యుద్ధ వాతవరణం నెలకొన్నది.

ఈ రెండు కథనాలు బనూ నజీర్ యుద్ధంనకు గల కారణాలను గూర్చి పేర్కొన్నాయి. నిజానికి తేది ప్రకారంగా చూసినచో రెండవ కథనమే ఎక్కువ సరైనదిగా అనిపిస్తుంది. ఇతర కథనాలు కూడ ఎక్కువగా ఈ కథనాన్ని బలపర్చే విధముగానే ఉన్నాయి. కాని మొదటి కథనాన్ని చరిత్రకారులు చాలా ఎక్కువ సంఖ్యలో ఆమోదించారు. పైగా కొన్ని విశ్వాసభరితమైన హదీస్‌లు కూడ ఆ కథనము సరైనదిగానే చూపిస్తున్నాయి. ఈ క్రమంలోనే ఇమాం బుఖారి గారు జుహరీ కథనానికి ప్రాధాన్యతను ఇస్తూనే బనూ ఆమిర్ తెగకు చెందిన ఇరువురు మృతుల పరిహారంను గూర్చి ప్రస్తావించారు. అందుకే నా దృష్టిలో ఈ రెండు కథనాలను సరిగ్గా అర్థం చేసుకున్నచో ఎలాంటి సంకోచానికి అవకాశమే ఉండదు. హాం యుద్ధం జరిగిన కాలన్ని బట్టి ఈ రెండింటిలో ఒక కథనానికి తప్పకుండా ప్రాధాన్యతను ఇవ్వవలసి వస్తుంది. ఎందుకనగా కాలనుకూలంగా చూసినచో రెండు కథనాలను ఒకే సమయానికి చెందినవిగా స్వీకరించలేము. బహుశా బనూ నజీర్ తెగవారి నుండి యుద్ధానికి వివిధ సమయాలలో వివిధ కారణాలు వెలువడి ఉండవచ్చును. పైగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికి అవకాశాన్ని ఇస్తూ ఉండవచ్చును. వారిని క్షమిస్తూ ఉండవచ్చును. కాని ఎప్పుడైతే చివరి కారణం చోటు చేసుకున్నదో అనగా బయిారే మవూనా ఘటన చోటు చోసుకున్నదో అప్పుడు హుజూర్ (స) వారికి వారి తప్పిదాలన్నింటిని లెక్కింపజేసి వారి కోటలను ముట్టడించి ఉండ వచ్చును. కావున ఇక్కడ పేర్కొనబడిన అనేక కారణాలు వాటి వాటి సమయంలో సరైనవై ఉండవచ్చును. కాని చివరి కారణం మాత్రం ఆమిర్ తెగకు చెందిన ఇరువురు వ్యక్తుల మరణ పరిహారంను చెల్లించు క్రమంలో చోటు చేసుకున్నది. వల్లాహు అలము బి స్సవాబ్ ” ఇప్పటి వరకు నేను ప్రస్తావించిన ఈ వివరణ సీరత్ ఖాతమున్నబియ్యన్ (స) నుండి సేకరించాను.

**(సీరత్ ఖాతమున్నబియ్యాన్ (స), రాజకుమారులు హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ పేజి 522-525)**

మరల ఇలా లిఖించారు. బనూ నజీర్ తెగవారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను హత్యచేయాలనే పాపపూరిత కుట్ర చేశారు. ఇది కూడ ఒక కారణమే. ఈ విషయంను గూర్చి ముందుగానే ప్రస్తావించడం జరిగింది. మరణ పరిహారం చెల్లించు విషయంలో చర్చించడం కోసం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులతో కూడిన ఒక బృంధంతో బనూ నజీర్ తెగవారి వద్దకు వెళ్ళారు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం శనివారం రోజున వెళ్ళారు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ముహాజిర్ మరియు అన్సార్‌లకు చెందిన కొంత మంది అనుచరులతో కలిసి మస్జిద్ ఖుబాలో నమాజ్ చదివారు. ఆ తరువాత ఒప్పందం ప్రకారం బనూ నజీర్ తెగ వారి వద్దకు వెళ్ళి పరిహారంలో వారి భాగంను చెల్లించమని కోరినారు. **(సీరత్ ఇన్‌సైక్లోఫీడియా, సంపుటి 7, పేజి 38, ప్రచురణ దారుస్సలాం రియాజ్, హిజ్రి 1434)**

హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ వెంట తీసుకవెళ్ళిన అనుచరుల సంఖ్యను చూసినచో 10 మంది కంటే తక్కువగానే ఉన్నారు. ఆ కథనములో ఇలాగే గలదు. వారిలో హజ్రత్ అబూబకర్ రజి, హజ్రత్ ఉమర్ రజి, హజ్రత్ అలీ రజి కూడ ఉన్నారు. హజ్రత్ జుబైర్ రజి, హజ్రత్ తల్హా రజి, హజ్రత్ సఅద్ బిన్ ముఆజ్ రజి, హజ్రత్ ఉసయ్యద్ బిన్ హుజైర్ రజి, మరియు హజ్రత్ సఅద్ బిన్ ఉబాదహ్ రజిల పేర్లు కూడ మనకు కనిపిస్తుంటాయి. (కితాబుల్ ముఘాజి, సంపుటి 1, పేజి 309, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్ లిబ్నాన్ 2003)

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి వద్దకు చేరుకోని యూదులతో పరిహారంను గూర్చి చర్చించసాగారు. అందుకు వారు “హాం హాం అబుల్ ఖాసిమ్! ముందుగా భోజనం చేయండి. ఆ తరువాత తమ సల్లల్లాహు అలైహి వసల్లం పని విషయాన్ని గూర్చి మాట్లాడుకుందాం ”అని అన్నారు. అలా యూదులు బాహ్యముగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో చాలా మంచిగా మాట్లాడసాగారు. కాని లోలోన మాత్రం హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంను హత్యచేయాలని కుట్ర చేశారు. ఆ సమయంలో హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి ఇంటి గోడ ప్రక్కన నీడలో కూర్చున్నారు. యూదులు పరస్పరం చర్చించుకున్నారు. ఆపై “ వారిని అనగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను హత్య చేయుటకు ఇంతకంటే మంచి అవకాశం లభించదు. కావున మీలో ఎవరు ఆ ఇంటి పైకి వెళ్ళి ఆ గోడపై నుండి ఒక పెద్ద బంధరాయిని వారిపై పడవేస్తారు?, ఫలితముగా మనకు వారి నుండి విముక్తి లభిస్తుంది?” అని మాట్లాడుకోసాగారు.

**(సీరతుల్ హలబియా, సంపుటి 2, పేజి 357, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్ లిబ్నాన్)**

మరొక రచయిత ఈ ఘటనను గూర్చి ప్రస్తావించుతూ ఇలా వ్రాసారు. వారి నాయకుడు హుయ్యా బిన్ అఖ్‌తబ్ వారితో ఇలా అన్నాడు. ఓ యూదులారా! ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) తమ కొంత మంది మిత్రులతో మీ వద్దకు వచ్చారు. వారి సంఖ్య 10 మంది కంటే కూడ తక్కువగా ఉన్నది. కావున మీరు ఆ ఇంటి గోడపై నుండి ఒక పెద్ద బండరాయిని క్రిందికి త్రోసి ముహమ్మద్ ( సల్లల్లాహు అలైహి వసల్లం)ను హతమార్చండి. మీకు ఇంతకంటే మంచి అవకాశం లభించదు. ఒకవేళ మీరు వారిని హతమార్చినచో వారి అనుచరులు చెల్లా చెదురైపోతారు. మక్కా నుండి వచ్చిన వారి అనుచరులు తిరిగి మక్కాకు వెళ్ళిపోతారు. అప్పుడు ఇక్కడ మీ మిత్ర పక్షకులైన ఔస్ మరియు ఖజ్‌రజ్ తెగల ప్రజలే ఉండ వచ్చును. కావున మీరు ఏమి చేయాలనుకున్న ఇప్పుడే చేయండి” అని అన్నాడు. అందుకు ఒక యూద దుర్మార్గుడుఅమర్ బిన్ జహాష్ “నేను ఆ ఇంటి పైకి చేరుకోని బండరాయిని క్రిందికి త్రోసివేసి ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం)ను నవూజు బిల్లాహ్ హతమార్చుతాను” అని అన్నాడు. ఈ సంభాషణల పరంపర కొనసాగుచున్న సమయంలో బనూ నజీర్ తెగకు చెందిన మరొక నాయకుడు సల్లామ్ బిన్ మిష్‌కమ్ వారిని ఉద్దేశిస్తూ “ ఓ యుదులారా! మీరు నిశ్చయముగా జీవితాంతం నన్ను వ్యతిరేకిస్తూ వచ్చారు. కాని మీరు ఈ రోజు నా మాట వినండి!. అల్లాహ్ ప్రమాణం! ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం)కు మీ కుట్రలను గూర్చి తెలియజేయడం జరుగుతుంది. ఇది మనకు మరియు వారికి మధ్య చేసుకున్న ఒప్పందానికి పూర్తి విరుద్ధ చర్య అవుతుంది” అని వారికి నచ్చజెప్పాడు. కాని యూదులలో ఏ ఒక్కరు కూడ అతని మాటను పట్టించుకోలేదు, తమ కుట్రను నెరవేర్చడంలోనే లీనమైపోయారు. **(సీరత్ ఇన్‌సైక్లోఫీడియా, సంపుటి 7, పేజి 39-40, ప్రచురణ దారుస్సలాం రియాజ్, హిజ్రి 1434)**

ఆ తరువాత వారు ఏం చేశారు?, ఏ విధముగా హత్య చేయాలని చూశారు? వారి నుండి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎలా బయటపడ్డారు?. ఏ విధముగా వారి కుట్రలను భగ్నం చేశారు? అనే విషయాలను గూర్చి నేను ఇన్షా అల్లాహ్ తదుపరి జుమా ప్రసంగంలో ప్రస్తావించుతాను.

చివరిలో నేను పాకిస్తాన్‌కు చెందిన అహ్మదీయుల కోసం దుఆలు చేయమని ప్రత్యేకముగా సూచిస్తున్నాను. వారితో నేడు మరల కఠినముగా వ్యవహరిస్తున్నారు. అల్లాహ్ తాలా అతి త్వరగా పాకిస్తాన్‌కు చెందిన అహ్మదీయులకు ఆ దుష్టుల నుండి విముక్తిని కల్గించుగాకా!. అక్కడ పరిస్థితులు కూడ మన కొరకు బాగుండును గాకా!. చిన్న చిన్న విషయాలకే కేసులు పెట్టడం, ఇబ్బందులకు గురి చేయడం జరుగుతుంది.

జుమా తరువాత నేను జనాజ నమాజ్‌లను చదివిస్తాను. వారిలో మొదటి మృతుడిని గూర్చి ప్రస్తావించుతాను.

మొదటి ప్రస్తావన గౌ॥ గులాం సర్వర్ సాహెబ్ అమరులది. వీరు బషీర్ అహ్మద్ గారి కుమారులు. వీరితో పాటు రెండవ ప్రస్తావన రాహత్ అహ్మద్ బాజ్వా సాహెబ్ గారిని గూర్చి ప్రస్తావించుతాను. వీరు గౌ॥ ముస్తఖ్ అహ్మద్ బాజ్వా గారి కుమారులు. వీరు సఅదుల్లాహ్ పూర్ జిల్లాలోని మండి బహావుద్దీన్ ప్రాంతానికి చెందినవారు. వీరు జూన్ 8వ తేదిన వీరమరణం పొందారు. ఇన్నా

లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజీవూన్.

ఒక అహ్మదియ్య శత్రువు ఒకదాని తరువాత మరొకటిగా కాల్పులు జరిపి గులాం సర్వర్ సాహెబ్ మరియు రాహత్ బాజ్వా గార్లను హత్యచేశాడు. గులాం సర్వర్ సాహెబ్ గారు వీరమరణం పొందునాటికి వారి వయస్సు 64 సంవత్సరాలు కాగా, రాహత్ సాహెబ్ గారి వయస్సు 32 సంవత్సరాలు మాత్రమే. వివరాలను చూసినట్లయితే గులాం సర్వర్ సాహెబ్ గారు సఅదల్లాహ్ పూర్‌లో ఉన్నటు వంటి అహ్మదియ్య మస్జిద్ నుండి జొహర్ నమాజ్ తరువాత తమ ఇంటికి తిరిగి వెళు ్ళచున్నారు. ఇంటికి సమీపంలోనే ఒక దుష్టుడు సయ్యద్ అలీ, ఆ ప్రాంత మదర్సాలో చదువుతున్నాడు అతడే గులాం సర్వర్ సాహెబ్ గారిని అనుసరించి తుపాకితో కాల్పులు జరిపాడు. తలలోకి తుపాకి గుండు దూసుకవెళ్ళడం వలన అక్కడే సర్వర్ సాహెబ్ వీరమరణం పొందారు. ఆ ఘటన తరువాత హంతకుడు అక్కడి నుండి పారిపోయాడు. ఆ గ్రామానికి చెందిన మరోవైపుకు చేరుకోని అక్కడ ఉన్నటు వంటి మరోక అహ్మదీయ మిత్రుడు రాహత్ అహ్మద్ బాజ్వా గారిపై కూడ కాల్పులు జరిపి వారిని కూడ హత్య చేశాడు. ఆ తరువాత హంతకుడిని నిర్భదించడం జరిగింది. హత్య తరువాత హంతకుడు పోలీసులకు ఇచ్చిన వాఙ్ఞములంలో తానే వారిని హత్య చేసినట్లు అంగీకరించాడు. ఆ హంతకుడు ఈ పనిని స్వర్గం పొందడం కోసం చేసినట్లుగా కూడ చెప్పాడు. ఇలా అన్నాడు. నేను స్వర్గాన్ని పొందడం కోసమే ఇలా చేశాను. ఒకవేళ నాకు మరెవరైన అహ్మదీయ వ్యక్తి కనిపించినచో నేను వారిని కూడ చంపేవాడిని అని చెప్పాడు.

మౌల్వీలు నేర్పించే ఇస్లామీయ బోధనల ప్రభావం ప్రజలపై ఈ విధముగా పడుతుంది. ఇలాంటి ఇస్లామీయ బోధనలు చేస్తున్నారు. ఇలా ఇస్లాంకు తలవంపులు తెస్తున్నారు. అల్లాహ్ తాలా వారిని త్వరగా బంధించుగాకా!.

బషీర్ అహ్మద్ కుమారులైన అమరులు గులాం సర్వర్ సాహెబ్ గారి కుటుంబంలో అహ్మదియ్యత్ వారి ముత్తాత హజ్రత్ షరీఫ్ దీన్ సాహెబ్ రజియల్లాహ్ తాలా అన్హు గారి ద్వారా వచ్చింది. ప్లేగువ్యాది సంకేతానికి ప్రభావితులైన వీరు సఅదుల్లాహ్ పూర్ కు చెందిన ఇతర వ్యక్తులతో కలిసి హజ్రత్ మౌలాన గులాం రసూల్ సాహెబ్ రాజీకి (రజి) గారి మధ్యవర్తిత్వంతో లేఖ ద్వారా బైఅత్ చేశారు. ఆ తరువాత హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు 1903లో జీలం కేసులో జీలం వచ్చినప్పుడు వీరు హుజూర్ (అ)ను మర్యాధ పూర్వకముగా కలిసే భాగ్యాన్ని పొందారు. అమరుడు అల్లాహ్ తాలా అనుగ్రహం వలన వసియ్యత్ చేశారు. రోజు 5 పూటలు నమాజ్‌ను సామూహికముగా చదివేవారు. తహజ్జుద్‌ను కూడ చదివేవారు. దురూద్ షరీఫ్‌ను కూడ ఎక్కువగా పఠించేవారు. సాధారణ ఉపవాసాలను కూడ ఉండేవారు. ప్రత్యేకించి ఖుర్ఆన్ పరాయణంలో ఎక్కువ ఆసక్తిని చూపేవారు. అదే విధముగా జమాఅత్ సాహిత్యాన్ని కూడ అధికముగా పఠించేవారు. నవాఫిల్ నమాజ్‌లను కూడ చదివేవారు. జమాఅత్ అభివృద్ధి కోసం 2 రకాతుల నవాఫిల్ క్రమం తప్పకుండా చదివేవారు. ప్రతిరోజు సద్కాను చెల్లించేవారు. గోప్యముగా కూడ ఇతరులకు సహాయంను అందించేవారు. ఎన్నడు ఏ యాచకుడిని తన ఇంటి నుండి ఖాళీ చేతులతో పంపించలేదు. స్థానిక జమాఅత్‌లో జనరల్ సెక్రటరిగానే కాకుండా బాలల మురబ్బిగా కూడ సేవలందించు భాగ్యాన్ని పొందారు. మృతునికి ప్రచారం చేయడం అంటే చాలా ఇష్టము. చాలా మంది సహృదయులు వారి ద్వారా బైఅత్ చేయు భాగ్యాన్ని పొందారు. గతంలో కలిమా ఉధ్యమంలో ఇతర జమాఅత్ సభ్యులతో పాటు వారు కూడ మూడు, నాలుగు రోజుల పాటు ఎలాంటి కేసు నమోదు చేయకుండానే జైలులో ఉంచడం వలన దైవ ఖైధి భాగ్యమును కూడ పొందారు.

జిల్లా ఖాయిద్ షాహిద్ ఇమ్రాన్ గారు, మృతుని సోదరుడి కుమారుడు. వారు ఇలా తెలిపారు. అమరుడు ఎల్లప్పుడు అల్లాహ్ తాలా ఏదో ఒక విధముగా నాకు అహ్మదియ్య జమాఅత్ చరిత్రలో నా పేరు కూడ సువర్ణ అక్షరాలతో లిఖించబడునట్టి గొప్ప కార్యమును చేయు భాగ్యమును ప్రసాదించినచో బాగుండును అని ఆకాక్షించేవారు. అల్లాహ్ తాలా వారి ఆకాంక్షను ఈ విధముగా నెరవేర్చినాడు. వారి ఙ్ఞాపకార్థం వారి భార్య సాజిదా పర్వీన్ సాహెబాతో పాటు ఇద్దరు కుమారులు మరియు నలుగురు కుమార్తేలు ఉన్నారు. వారికి ఇద్దరు చిన్న కుమార్తెలు ఉన్నారు. ఒకరు 12వ తరగతి చదువుచుండగా మరొకరు 10వ తరగతి చదువుచున్నారు. మిగిలినవారందరి వివాహం జరిగింది. వారిలో పరిపూర్ణమైన విధేయత దృక్పథం ఉన్నదని చెబుతుంటారు. సదర్ జమాఅత్ కూడ ఈ విషయాన్ని ప్రస్తావించారు. అమరునితో వారికి సన్నిహిత సంబంధాలు ఉన్నవి. కొన్నిసార్లు వారితో మాట మాట కూడ పెరిగేది. పరస్పర సంబంధాలలో అప్పుడప్పుడు ఏదో ఒకటి అనుకున్నా కూడ జమాఅత్ కార్యక్రమాలలో మాత్రం మీరు జమాఅత్ సదర్ కాబట్టి మీరు ఎలా చెబుతే అలాగే నడుచుకుంటాను అని అనేవారు. వారు ఇలాంటి ఒక ఆదర్శవంతమైన విధానమును చూపించారు. తమ వ్యక్తిగత విభేదాల కారణంగా జమాఅత్ కార్యక్రమాలలో కూడ సహకరించడం లేదని చాలా మంది ఫిర్యాదులు చేస్తుంటారు. కాని అమరుడు మాత్రం ఇలాంటి ఏ అవకాశాన్ని రానివ్వలేదు. జమాఅత్ వ్యవస్థ పట్ల పరిపూర్ణ విధేయతను ప్రదర్శించేవారు.

మలిక్ అమానుల్లాహ్ సాహెబ్ జిల్లా మురబ్బి గారు ఇలా తెలిపారు. ఎల్లప్పుడు గులాం సర్వర్ గారు మస్జిద్‌కు అందరి కంటే ముందుగా వచ్చేవారు మరియు మొదటి వరుసలో కుడివైపు కూర్చునేవారు. ఆపై దుఆలు చేస్తుండడాన్ని నేను గమనిస్తూ ఉండేవాడిని. ఎంతో విధేయతను ప్రదర్శించేవారు, సాధారణ స్వభావంను కల్గియున్నవారు. ఖిలాఫత్ పట్ల ప్రత్యేకమైన అభిమానాన్ని కల్గియున్నారు. హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి రచనలను క్రమం తప్పకుండా పఠించేవారు. ప్రచారంను కూడ చాలా ఉత్సాహంగా నిర్వహించేవారు. అందుకే వారు హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మగారి ప్రశ్నోత్తరాల కార్యక్రమాలకు చెందిన ఆడియో మరియు వీడియోలను తమ వద్ద దాచుకునేవారు మరియు చాలా శ్రద్ధతో వాటిని వినేవారు, చూసేవారు. ఒక మురబ్బి ఇలా వ్రాసారు. నేను ఒక కలను చూశాను. మస్జిద్‌పై దాడి జరిగింది, నేను వీరమరణం పొందాను. అనగా మురబ్బి గారు. మురబ్బి గారు తన కలను అమరుడికి వినిపించినప్పుడు వారు ఇలా అన్నారు. మురబ్బి గారు ముందు మీరు వీరమరణం పొందుతారా? లేక నేను వీరమరణంను పొందుతానా? చుద్దాం. బహుశా వారికి కూడ ముందుగానే ఏదో సంకేతం లభించి ఉండవచ్చును. అందువలనే వారు ఆ మాట అన్నారు. అల్లాహ్ తాలా వారి స్థాయిని పెంచుగాకా! వారి వారసులు వారి సత్కార్యములను కొనసాగించుగాకా! సంపూర్ణ విధేయతను ప్రదర్శించు భాగ్యము వారికి లభించుగాకా!.

రెండవ ప్రస్తావన అమరులు రాహత్ అహ్మద్ బాజ్వా గారిది. వీరు ముస్తాఖ్ అహ్మద్ బాజ్వా గారి కుమారులు. వివరాలను చూసినచో రాహత్ బాజ్వా గారు సఅదుల్లాహ్ పూర్ బస్‌స్టాప్ వద్ద ఉన్నటు వంటి తన కర్రీస్ పాయింట్ నుండి ఇంటికి తిరిగి వెళ్ళుచున్నారు. పైన పేర్కొన్న హంతకుడు సయ్యద్ అలీ వారిపై కూడ తుపాకితో కాల్పులు జరిపాడు. తలలో తుపాకి గుండు దూసుకపోవడం వలన వారు అక్కడికక్కడే వీరమరణం చెందారు. రాహత్ అహ్మద్ బాజ్వాగారి కుటుంబంలోకి అహ్మదియ్యత్ వారి తాతగారైన రషీద్ అహ్మద్ బాజ్వా గారి ద్వారా చేరింది. వారు తన సోదరుడైన హఫీజుల్లాహ్ సాహెబ్ ద్వారా 1978లో బైఅత్ చేశారు. అమరులు అల్లాహ్ తాలా అనుగ్రహం వలన వసియ్యత్ కూడ చేశారు. ఎప్పుడైన ఏ అహ్మదీయుని వీరమరణపు వార్త వారికి వినిపించినచో చాలా అసూయతో ఈ భాగ్యము చాలా గొప్ప అదృష్టవంతులకు మాత్రమే లభిస్తుంది అని అనేవారు. ఖిలాఫతే అహ్మదియ్య పట్ల అంకిత భావంతో నిండిన అభిమానం ఉండేది. ఆతిథ్యం వారి ప్రత్యేకత. ఎల్లప్పుడు చిరునవ్వు చిందిస్తూ కనిపించేవారు. ప్రతి ఒక్కరిని ప్రేమగా పలుకరించే వారు, ఒకవేళ ఎవరైన అయిష్టతను ప్రదర్శించినచో అందుకు వారు ప్రేమపూర్వక సమాధానంను ఇచ్చేవారు. 2018లో వారు ఖాదియాన్‌కు వెళ్ళినప్పుడు అక్కడ ఉన్న అన్ని రోజులు మస్జిద్‌లో మరియు బైతుద్దుఆలోనే దుఆలు చేస్తూ గడిపారు. జమాఅత్ సేవా కార్యక్రమాల కోసం ఎప్పుడు పిలిచిన కూడ తమ పనులన్నింటిని ప్రక్కన పెట్టి

| అహ్‌దీస్ బోధనలు | దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **“ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు.”** (కంజూలుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్ది, 38671) |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, warangal, (Telangana)*

| అహ్‌దీస్ బోధనలు | **“ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణవేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను.” అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్) |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Vazeer Ahmad sb Babu, Mahboobnagar, (Telangana)*

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక
Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA
POSTAL REG NO GDP-38/2023-2025, Vol. 9. Thursday, 14 NOV 2024 Issue No - 46.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

వెంటనే చేరుకునేవారు. జమాఅత్ కార్యక్రమాలలో పాల్గొనడానికి వచ్చిన అతిథులకు వారే స్వయముగా భోజన ఏర్పాట్లు చేసేవారు. ఎందుకనగా వారికి భోజన ఏర్పాటు సెంటర్ ఉన్నది. తమ జీవితాన్ని అంకితం చేసి, దారుజ్జియాఫత్‌లో చేరి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి అతిథులకు సేవాలందించాలని వారు కోరుకునేవారు.

వారి కజిన్ ఒకరు జామిఅ అహ్మదియ్య లో చదువుతున్నారు. వారు ఇలా తెలిపారు. వారు నన్ను ఎప్పుడు కలిసినా కూడ ఎన్నడు అవిధేయతను చూపకూడదని, తుది శ్వాస వరకు జీవిత సమర్పిత వాగ్దానమును నెరవేర్చాలని, అప్పుడే నీవు మన కుటుంబ గౌరవాన్ని పెంచినవాడవు అవుతావని నచ్చజెబుతూ ఉండేవారు.

అమరుడి జ్ఞాపకార్థం వారి తల్లిదండ్రులతో పాటు, భార్య అమతున్నూర్ సాహిబా, ఇద్దరు కుమార్తేలు ఉన్నారు. వారిలో ఒక కుమార్తే జువైరాకు నాలుగు సంవత్సరాల వయస్సు కాగా, రెండవ కుమార్తే జుమల్ రాహత్ వయస్సు 18 నెలలు. అల్లాహ్ తాలా అమరులకు స్వర్గపు ఉన్నత స్థాయిని అందించుగాకా!. తన కరుణను, దయను కురిపించును గాకా!. వారి కుటుంబ సభ్యులకు సహనంను ఓర్పును ప్రసాదించుగాకా!. వారందరిని తన రక్షణలో సురక్షితముగా కాపాడుగాకా!.

వీరితో పాటు మరొకరి జనాజ గలదు. అది మలిక్ ముజఫ్ఫర్ ఖాన్ జుఅయ్యా గారిది. కొన్ని రోజుల క్రితం 93 సంవత్సరాల వయస్సులో మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజీవూన్. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన వసియ్యత్ చేశారు. వారి కుమారుడు ముహమ్మద్ ముతీఉల్లాహ్ జుఅయ్యా గారు ప్రస్తుతం హవాయిలో మురబ్బిగా సేవలందిస్తున్నారు. ట్రావెల్ డాక్యుమెంట్స్ లేనందున వారి తండ్రి జనాజలో పాల్గొనలేక పోయారు. మురబ్బి గారు ఇలా వ్రాసారు. మా తండ్రి గారు ధార్మికత కల్గినవారు, నిష్టాపరతను కల్గినవారు. పేదల పెన్నిది, తహాజ్జుద్ సల్పేవారు, ప్రతీరోజు 5 పర్యాయముల నమాజ్‌లను క్రమం తప్పకుండా చదివేవారు. ప్రతీరోజు ఖుర్‌ఆన్ కరీంను అనువాదంతో పాటు పారాయణం చేసేవారు. ఒక పుణ్య స్వభావం గల, స్వచ్ఛత వ్యక్తిత్వం గలవారు. 24 సంవత్సరాల వయస్సులో 1953లో వారు స్వయముగా అహ్మదియ్యత్‌ను స్వీకరించారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను స్వీరించిన తరువాత వారిలో ఒక విప్లవాత్మకమైన మార్పు చోటు చేసుకున్నది. ఆ నాటి నుండి వారు అల్లాహ్‌ను ఆరాధించుటలో, ఖిలాఫత్ పట్ల విధేయతను ప్రదర్శించుటలో మరియు మానవసేవా కార్యక్రమాలలో నిమగ్నమై జీవితాన్ని కొనసాగిస్తూ వచ్చారు. వారికి తమ జీవితంలో వివిధ స్థాయిలలో జమాఅత్‌కు సేవ చేయు భాగ్యము లభించింది. 15 సంవత్సరాల వరకు చక్ 152 ఉత్తర సర్గోదా జమాఅత్‌కు సదర్ జమాఅత్‌గా సేవలందించు భాగ్యము లభించింది. మరల ఇలా తెలిపారు. మా తండ్రి గారి నోటి వెంట ఎన్నడు ఏ జమాఅత్ పదవి దారుని గూర్చి ఎలాంటి ఫిర్యాదులను వినలేదు. ఎప్పుడైన ఏ జామఅత్ పదవి దారుడైన చివరికి అతి చిన్న పదవిదారుడైన కూడ మీ ఇంటికి వచ్చినచో వారిని ఖలీఫా గారి ప్రతినిధిగా భావించి, వారికి తగిన సముచిత గౌరవమర్యాధలను కల్పించడం మీ ప్రథమ కర్తవ్యం అని మాకు ఎల్లప్పుడు నచ్చజెబుతూ ఉండేవారు. వారు కూడ స్వయముగా జమాఅత్ పదవిదారులను, అతిథులను గౌరవించేవారు. 2005లో నేను వసియ్యత్‌ను గూర్చి ప్రోత్సహించినప్పుడు అప్పటికే వీరు వసియ్యత్ చేసినప్పటికి ఆ ప్రోత్సహానికి ఎలా స్పందించాలని ఆలోచించి చివరికి తాను ముందుగా చేసిన 1/10 భాగపు వసియ్యత్‌ను 1/3 భాగపు వసియ్యత్‌గా మార్చినారు. భాగమును పెంచినారు. ప్రథమ సమయంలో చెసిన ఆర్థిక త్యాగం మరియు చెల్లించిన చందాల చెల్లింపులు మరియు సేక్రటరీ సాహెబ్ గుర్తుచేయవలసిన అవసరం రాకుండా చేసే చెల్లింపులే అసలైన త్యాగాలుగా, చందాలుగా పరిగణించబడుతాయని వారు తమ పిల్లలకు కూడ చెప్పేవారు. తరువాత వారికి పెన్షన్ ప్రారంభమైన తరువాత కూడ వారు ముందుగా చందాను చెల్లించేవారు. మరల ఇలా తెలిపారు. 1990లో మా జమాఅత్‌లో మురబ్బి కోసం గృహం నిర్మించవలసిన అవసరం వచ్చింది. అందుకు వారు ఆ గ్రామంలో మస్జిద్‌కు సమీపంలో ఉన్నటు వంటి తమ స్థలాన్ని మస్జిద్‌కు బహుమానంగా అందించారు. అల్లాహ్ తాలా మృతుడిని కరుణించుగాకా!, ప్రేమించుగాకా!, వారి స్థాయి, అంతస్థులను పెంచుగాకా!. వారి వారసులకు కూడ వారి సత్కార్యములను కొనసాగించు భాగ్యమును ప్రసాదించుగాకా! ఆమీన్.

---

**(1వ పేజి తరువాత తఫ్సీర్.)** మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఉద్దేశిస్తూ ఇలా అన్నారు. అందరి కంటే ముందు మిమ్ములను విశ్వసించేవాడిని నేనే. ఈ విషయంలో మీరుసాక్షిగా ఉండండి. చూడండి. వారు రజి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నుండి ఎలాంటి మహత్యమును కోరలేదు. ముందుగా కేవలం వారు పరిచయం వలనే విశ్వసించారు. గుర్తుంచు కొనుము. అవగాహన లేని వారే మహత్యములను ఆకాంక్షిస్తుంటారు.

బాల్య మిత్రులెవరైతే ఉంటారో వారికి వారి బాల్య స్థితిగతులే ఒక గొప్ప మహత్యంను పోలి ఉంటాయి. ఆ తరువాత హజ్రత్ అబూబకర్ రజి చాలా పెద్ద పెద్ద బాధలను అనుభవించారు. రకరకాల సమస్యలు, కష్టాలను , దు:ఖాలను ఎదుర్కొన్నారు. కాని అందరి కంటే ఎక్కువ వారే బాధించబడ్డారు. వారే అందరి కంటే ఎక్కువ హింసించ బడ్డారు. అదే విధముగా ప్రవక్తుత్వ పీఠంపై అందరి కంటే ముందుగా వారినే కూర్చోబెట్టారు. " అల్లాహ్ తాలా ఇక్కడ కూడ వారికి బహుమానంతో అనుగ్రహించాడు. పరలోకంలో స్వర్గము ఉన్నదే. "వారు ఆ వ్యాపారంలో రోజయంతయు తిరిగేస్థితి ఎక్కడా? ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత అందరి కంటే ముందుగానే వారిని ఖలీఫాగా ఎన్నుకోబడు స్థితి ఎక్కడా?. "

(మల్ఫూజాత్ సంపుటి 10, పుట 78–79)

మరొక చోట హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు: " మానవులు రెండు రకాలుగా ఉంటారు. ఒకరు సద్గుణాలు గలవారు. వారు ముందుగానే ఆమోదిస్తుంటారు. వీరు చాలా దూరదృష్టి గలవారు. హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ తలా అన్‌హు కూడ వీరి కోవకు చెందినవారే. మరొకరు తెలివి తక్కువారు. వారితలపై పిడుగు పడితేనే మేల్కొంటారు. "

**(మల్ఫూజాత్ సంపుటి 3, పుట 261)**

**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**
**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**
**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలువు).**

**129 వ వార్షిక బహిరంగ సభ, ఖాదియాన్**

**సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ 129వ జల్సా సాలాన ఖాదియాన్ కొరకు 27, 28, 29, డిసెంబర్ 2024 ( శుక్ర, శని, ఆది వారాలు) తేదీలను నిర్ధారించారు, కావునా జమాఅత్ సోదరులు నేటి నుండే ప్రార్థనలు చేయుచు ఈ శుభకరమైన జల్సాలలో పాల్గొనుటకు ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా మనందరికి ఈ ధార్మిక సమావేశము నుండి లాభము ఘడించుటకు భాగ్యము కల్గించు గాకా! ఈ జల్సా అన్ని విధాల సాఫల్యము పొందుటకు, సజ్జనులు మార్గదర్శనము పొందుటకు ప్రార్థనలు చేయగలరు. జజాకుముల్లాహ్.**

**( నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్, ఖాదియాన్)**

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz